# నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మే 18, 2025 | సంపుటి - 20 | సంచిక 127 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం



### ఎట్టకేలకు అంగీకరించిన పాక్ ప్రధాని

ఇస్లామాబాద్ : భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పుకుంది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్ ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్‌తోపాటు- పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన 2లో



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ : పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని..

మిగతా 2లో



## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

### తిరంగా ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

హైదరాబాద్ : పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది.

మిగతా 2లో

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

### మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం

### హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం



2

## కాశ్మీర్ అంశమే పాక్ జీవనాడి

### అది లేకుంటే అక్కడ ఆర్మీ లేదు

### భారత ఆర్మీ మాజీ చీఫ్ నిర్మల్ చందర్ విజ్



2

## మహిళలే దేశానికి ఆదర్శం

### అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం

### మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం

### వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్




హైదరాబాద్ : మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి.

మిగతా 2లో

## పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి

### విదేశాలకు వివరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం

### ఏడుగురు ఎంపిలతో ఏడు బృందాల ఏర్పాటు

### శశిథరూర్, కనిమోళి, సుప్రియా సూలెలకు చోటు

### థరూర్ పేరను కావాలనే ఎంపిక చేసిన ప్రభుత్వం



భారత్‌పై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోన్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కొందరిని ఎంపిక చేసింది. వీరంతా వివిధ దేశాలకు వెళ్లి పాక్ ఉగ్ర కుట్రలను వివరిస్తారు.

న్యూఢిల్లీ : ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం కేంద్రం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ -ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసే)లు ఉన్నారు. వీరంతా విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ఏర్పాటు చేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి.

2లో



## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

### కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు

### అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్

హైదరాబాద్ : దశాబ్దాలపాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం.

2లో

## చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్ : నగరంలోని చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువులపై నిఘా ఉంటుందని, మట్టిపోసిన వారిని సాక్ష్యాధారాలతో పట్టు-కుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. పలు రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులతో హైడ్రా కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన రంగనాథ్.. చెరువుల పరిరక్షణపై దిశానిర్దేశర చేశారు. బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్లు కలిసి..

2లో

## పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు



### పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి

### 175 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటు

### సేంద్రియ కూరగాయలు అమ్మకం కోసం యత్నం

### కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియ

### కర్నూలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

కర్నూలు : ఉచిత బస్సు ప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నరు. ఇంటితో పాటు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

మిగతా 2లో

# భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం

వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు ధృవీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్థానిక సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బిజెపి జాతీయ ఐటీ- విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ఇది ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. సిందూర్‌తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు. మే 10 తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన ఖచ్చితమైన దాడులను ధ్రువీకరించారు.

# ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

# తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

# సిఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ

### త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు

### బోర్డులో భాగస్వామి కావాలసి రేవంత్ అభ్యర్థన

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు- చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు. ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. శనివారం బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్ ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు- చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు- తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్ తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.

# కాశ్మీర్ అంశమే పాక్ జీవనాడి

న్యూఢిల్లీ : ఆర్థిక పరంగానే కాదు.. పాకిస్థాన్ అన్ని విధాలుగా పతనమైన దేశమని ఆర్మీ మాజీ చీఫ్ నిర్మల్ చందర్ విజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.పాక్ అబద్ధాల పుట్ట అని.. వాళ్లను అస్సలు నమ్మొద్దని చెప్పారు. ఆ దేశాన్ని ప్రభుత్వం కాదు.. ఆర్మీనే నడుపుతోందన్నారు. అన్ని విధాలుగా పతనమైన పాక్‌ను కశ్మీర్ అంశమే ఐక్యతగా ఉంచుతోందన్నారు. అన్ని సమస్యల్ని కప్పిపుచ్చుకోవడానికి కశ్మీర్‌ను ఒక ఆయుధంగా అక్కడి నేతలు, ఆర్మీ మలచుకుందన్నారు. భారత్ ఎంత శక్తిమంతమైన దేశం, మనం ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామో మొత్తం ప్రపంచం ఇప్పుడు అర్థం చేసుకుంటోందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైనికాధికారులు ఇచ్చిన ఫస్ట్ బ్రీఫింగే దీనికి సరైన ఉదాహరణ అని ఆయన మెచ్చుకున్నారు. విదేశీ వ్యవహారాల శాఖ సెక్రెటరీతో కలసి ఇద్దరు మహిళా అధికారులు మాట్లాడిన తీరు, ఆపరేషన్ సిందూర్ గురించి వివరించిన విధానం అదిరిపోయిందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించింది భారత్. పహల్గాం దాడి దరిమిలా టెర్రరిస్టులతో పాటు- వారికి అండగా ఉంటు-న్న శత్రుదేశంపై ఉరుములా విరుచుకుపడుతోంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రస్థావరాల మీద అటాక్ చేయడం, ఆ తర్వాత ప్రతిదాడులకు తెగించిన పాక్‌పై డ్రోన్లు, మిసైళ్లతో ఇండియా ఓ రేంజ్‌లో విరుచుకుపడటం ప్రపంచదేశాలు కూడా చూశాయి. తమ జోలికొస్తే తాటతీస్తామంటూ భారత్ చేసిన సింహగర్జన పాక్‌తో పాటు- ఆ దేశానికి సాయం చేస్తున్న టర్కీ, అజర్‌బైజాన్, చైనాకూ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. యుద్ధంతోనే కాదు దౌత్యంతోనూ పాక్‌ను ఇబ్బందులపాలు చేస్తోంది ఇండియా. వాళ్ల అసలు రూపాన్ని ప్రపంచ దేశాల ముందు బయటపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సమయంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ నిర్మల్ చందర్ విజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కశ్మీరే పాక్ ఆయుధమని అన్నారు.

# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ పక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

# పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు

అలాగే నీటిని సంరక్షించే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై



దృష్టి పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

# పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి

ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. ఈ బృందాలు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించ నున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరించడం, భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనున్నారు. అలాగే ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం చేస్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును కూడా ఈ సందర్భంగా వివరించడం జరుగుతుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక వివరణ ఇచ్చింది. ఆ ప్రతినిధుల బృందాలకు ఏడుగురు ఎంపీలు నాయకత్వం వహిస్తుండగా.. వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ కూడా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదేరోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ జాబితాలో థరూర్ పేరు లేదు. అయితే శనివారం కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు- దక్కింది. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భాల్లో అక్కడ నా అవసరం ఉంటే.. నేను అందుబాటులో ఉంటా. జైహింద్ అని థరూర్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

# మహిళలే దేశానికి ఆదర్శం

కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

మట్టిని ఎక్కడపోయాలో ముందుగానే ఒక అవగాహనకు రావాలని సూచించారు. అలా కాదని ఎవరికి వారు మట్టిని తరలించే పని కాంట్రాక్టర్‌కు అప్పగించాం.. ఆయన ఎక్కడ పోస్తే మాకేంటి అనేలా వ్యవహరిస్తే అందరిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగులుతాయని దగ్గర్లోని చెరువుల ఒడ్డున పడేస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు డ్రైవర్, వాహన యజమాని, మట్టిని ఎక్కడి నుంచి తెస్తున్నారో సదరు నిర్మాణ సంస్థ యజమానిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామన్నారు. శిఖం భూముల్లో కూడా మట్టి నింపరాదని సూచించారు. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా అందుబాటు-లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా చెరువుల్లో మట్టిపోస్తున్నట్లు- గమనిస్తే హైడ్రా ఫోన్ నెంబర్ 9000113667తో పాటు- ఎక్స్ అకౌంట్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. చెరువులో మట్టి పోస్తున్న లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, మట్టిని సర్దుతున్న జేసీబీల వీడియోలను కూడా హైడ్రాకు పంపించాలని సూచించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు- కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ ఇందులో భాగం కావాలని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

### భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత

హైదరాబాద్ : మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట దక్కింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది.కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు- పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరఫున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతిపత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది. తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేదరైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించు కున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

# ప్రధాని మోడీతో లోకేశ్ కుటుంబం ఆత్మీయ భేటీ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీతో ఏపీ మంత్రి నారా లోకేష్ ఫ్యామిలీ భేటీ- అయింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ భేటీ జరిగింది. శనివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ ప్రధానిని కలిశారు. అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమం సందర్భంలో కుటుంబ సమేతంగా వచ్చి తనను కలవాలని నారా లోకేష్‌ను ప్రధాని మోదీ కోరిన నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్, బ్రాహ్మణిని కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ప్రధాని మోదీ, దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని మాట్లాడారు. ఈ భేటీలో రాష్ట్రంలోని పలు అంశాలు వీరిరువురి మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం.

# మిషన్ భగీరథకు మోకాలడ్డు



### ఫ్లోరైడ్ ప్రాంతాలకు విముక్తి పట్టని కాంగ్రెస్
### మాజమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

నల్లగొండ : మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేదని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. అయితే కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ కొనసాగించడం లేదన్నారు. ఇంటింటికి నీరు వస్తేనే ఫ్లోరైడ్ దూరం అవుతుందిన జగదీశ్వర్ రెడ్డి అంగీకరించారు. ఇందుకు భగీరథ ఒక్కటే పరిష్కారం అన్నారు. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం అన్నారు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగడంలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్లు ఆనటి కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరడం లేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఎస్-ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు- చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు.

# సంస్కరణల పేరుతో పన్నుల భారం

### ప్రజా సంక్షేమంలో తీరని నిర్లక్ష్యం

కర్నూలు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలులో భాగంగా పేద ప్రజలపై పన్నుల భారం మోపి, పేదల నడ్డి విరుస్తున్నాయని పలు ప్రజా సంఘాలు విమర్శించారు. స్థానిక సంస్థలు విధించాల్సిన పన్నులను ప్రభుత్వాలు విధించడం చట్టవిరుద్ధమన్నారు. దీని కారణంగా పేదలపై భారం పడుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు పొందడం కోసం వారి ఒత్తిడి మేరకు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని తెలిపారు. పంచాయతీ పాలకులు అరకొరగా సిమెంటు రోడ్లపై చెత్తను ఊడ్పించేసి అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన నిధులను తాము ఊడ్చుకుంటుంటారు. పంచాయతీ పరిధిలో మంజూరైన నిధులతో చేబట్టిన అభివృద్ధి పనులకన్నా ఆ నిధులను పాలకుల సొంత అభివృద్ధికే ఎక్కువ వెచ్చించుకున్నట్లు పంచాయతీలోని గ్రామాలను పరిశీలిస్తే ఎవ్వరికైనా అనుమానాలు రాక మానవు. ఇందుకు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో అభివృద్ధి అంటే గ్రామాల ప్రజలకు నీటి సరఫరాలో లోటు చేయకుండా చర్యలు చేబట్టడం, ప్రతి గ్రామంలోనూ రాత్రివేళల్లో విద్యుత్ స్తంభాలకు బల్బులు వుండే విధంగా చూసుకోవడం. అన్ని చోట్లా ప్రజలు వీటినే ఆశిస్తారు. పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు పెద్ద ఎత్తున మంజూరైనప్పటికి ఎవ్వరు కూడా పాలకుల్నిగానీ, అధికారుల్ని గాని ప్రశ్నించరు. గ్రామంలోని చేతి పంపులో నీళ్ళు రావడం లేదని మండల పరిషత్ కార్యాలయంలోని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పైపులు తక్కువ పడ్డాయని పైపులు వేయడానికి బిల్లులు మంజూరు కావాలంటే సుమారు రెండు మాసాలు పడుతుండటంతో మేమేం చేయలేమని అధికారులు మాట దాట వేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీలో నిధులున్నప్పటికి వాటి వినియోగం కోసం మంజూరు చేయాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమని అధికారులు తెలిపారు. కలెక్టర్ గ్రామాలకు అవసరమైన నీటి సరఫరా విషయంలో నిధులను మంజూరు చేసే విషయంలో జాప్యం చేయకుండా వెటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం కానరాని వర్షాల కారణంగా ప్రతి గ్రామంలోని చేతిపంపులు, బోర్లలోని నీళ్ళు అడుగంటి ప్రజలు నీళ్ళ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చాలా బోర్లల్లో నీళ్ళు కొంచెం అడుగంటిన విషయం వాస్తవమైనా కూడా ఆ నీళ్ళు అందడానికి అవసరమైన పైపులు బోర్లల్లో కనిపించడం లేదు.

# అరెస్ట్‌ల వెనక కుట్ర కోణం

### అక్రమ అరెస్టులకు భయపడేది లేదు
### మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక

గుంటూరు : ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది.. అక్రమ అరెస్టులకు అదరం, బెదరం అని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.. శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది.. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు అని దుయ్యబట్టారు.. రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారన్న ఆయన.. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి జగన్ ను అక్రమ కేసులతో జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం అన్నారు.. ఏపీ స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైసీపీ నేతలను, వైసీపీ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు..

# ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల పట్టివేత

### ఛత్రపతి విమానాశ్రయంలో పట్టుకున్న ఎన్ఐ
### కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవేట

ముంబై : పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది. తాజాగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు ఐసిస్ అనుమానిత ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్‌లను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వద్ద వీరు అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో ఇమిగ్రేషన్ బ్యూరో అధికారులు అడ్డుకున్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు- గుర్తించామన్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. 2023లో మహారాష్ట్రలోని పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీలు) తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో స్థానిక పోలీసులు ఇప్పటికే వీరిని గాలిస్తున్నట్లు సమాచారం. అప్పట్లో వీరు భారత్‌లో ఉన్న స్లీపర్ సెల్స్‌తో దేశంలో ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అదే ప్రదేశంలో స్లీపర్ సెల్స్‌కు బాంబు తయారీ శిక్షణ వర్క్‌షాప్‌ను నిర్వహించారని అధికారులు తెలిపారు. వారిని పట్టుకోవడానికి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించినట్లు- తెలుస్తోంది. గత రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో ముంబయికి రావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. వీరితో కలిపి ఇప్పటివరకు 10మంది ఐసిస్ సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలనే భారత ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి ఏజెన్సీ చేస్తున్న ప్రయత్నాలలో ఈ అరెస్టులు ఒక ప్రధాన ముందడుగని తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ బృందాలు ఉగ్రవాదుల జాడ కోసం జమ్మూకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. శనివారం స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గందర్‌బాల్, బారాముల్లా సహా 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టినట్లు- అధికారులు పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్‌లోని బబ్బర్ ఖల్సా ఉగ్రవాద సంస్థకు చెందిన 15 ప్రదేశాలపై ఎన్ఐఏ బృందాలు దాడులు చేశాయి.

# పాక్‌కు గూఢచర్య సేవలు

### యూట్యూబర్ సహా ఆరుగురి అరెస్ట్

న్యూఢిల్లీ : ఇంటిదొంగలు పట్టుబడ్డారు. గూఢచర్యం కేసులో యూట్యూబర్ అరెస్ట్ అయ్యారు. పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ.. భారత్ కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై హరియాణాలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక మహిళా యూట్యూబర్ కూడా ఉన్నారని శనివారం వెల్లడించారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు. హిస్సార్ ప్రాంతం నుంచి అరెస్టయిన మహిళా యూట్యూబర్ పేరు జ్యోతి మల్హోత్రా అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం న్యాయస్థానం ఆమెకు ఐదురోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఆమె ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. ఆమె పాక్‌లో పలుమార్లు పర్యటించారు. వాట్సాప్, -టె-లిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మెసేజింగ్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లో పాక్ వ్యక్తులతో దేశ భద్రతకు ముప్పు తెచ్చే సమాచారాన్ని చేరవేసిందని అధికారులు ఆరోపించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో అంగీకరించినట్లు- చెప్పారు. భారత్‌కు వచ్చిన తర్వాత అతడితో సంప్రదింపులు కొనసాగించింది. అహ్సన్ సూచన మేరకు ఆమె.. అలీ అహ్సన్ అనే వ్యక్తిని కలుసుకుంది. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటాపడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్‌ల వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేశానని ఆమె అంగీకరించినట్లు- తెలుస్తోంది. ఆమె నిరంతర సంబంధాలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తుందని పోలీసులు వెల్లడించారు. ఆమె పంపిన సమాచారం, ఇతరుల ప్రమేయం గురించి అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా.. అరెస్టయిన వారిలో పటియాలలోని ఖల్సా కళాశాలలో చదువుతోన్న దేవేంద్ర సింగ్ ధిల్లాన్ కూడా ఉన్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ (శీషశ)కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇం-టె-లిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు- అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు- తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడని తెలుస్తోంది.

# బిపిని కంట్రోల్ చేసుకోవాల్సిందే !

### సకల అనారోగ్యాలకు అదే కారణం
### నేడు ప్రపంచ రక్తపోటు దినోత్సవం

హైదరాబాద్ : ప్రపంచ రక్తపోటు దినోత్సవం 2006 నుండి, మే 17గా గుర్తించబడింది. ప్రపంచ రక్తపోటు దినం హైపర్‌టెన్షన్ మరియు దాని పర్యవసానాల గురించి అవగాహన కల్పించడానికి. ప్రపంచ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా దానిని నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి అని వైద్యుల సూచిస్తున్నారు. ఆరోగ్యవంతుడైన మానవుని సాధారణ రక్తపీడనం (బిపి) 120/80 ఉండాలి. ఇది 140/90 కంటే ఎక్కువైతే అధిక రక్తపోటు లేదా అధిక రక్తపీడనం (హై బిపి) గాను, 90/60 కంటే తక్కువైతే అల్ప రక్తపోటు లేదా అల్ప రక్తపీడనం (లో బిపి) గాను అంటారు. ఈ రెండు ప్రమాదకరమైనవే. దీనిలో 120 అనేది సిస్టోలిక్ పీడనాన్ని, 80 అనేది డయాస్టోలిక్ పీడనాన్ని తెలియజేస్తుంది. హృదయం యొక్క సంకోచాన్ని సిస్టోల్ అంటారు. హృదయం యొక్క సడలికను డయాస్టోల్ అంటారు. రక్తపోటు వ్యాధి లక్షణాలు ఎట్టిపరిస్థితుల్లోను బయటపడవు. కాబట్టి దీనిని నిశ్శబ్ద కిల్లర్ అని పిలుస్తారు హైపర్‌టెన్షన్ లేదా హై బ్లడ్ ప్రెజర్ అనేది సైలెంట్ కిల్లర్. శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, హైపర్‌టెన్షన్ మూత్రపిండాలను ప్రభావితం చేస్తుంది, స్ట్రోక్‌లు, తదుపరి పక్షవాతం ఏర్పడవచ్చు, జఠరికల విస్తరణకు దారితీయవచ్చు మరియు రెటీనాపై కూడా ప్రభావం చూపుతుంది. భారతదేశంలో, కార్డియోవాస్కులర్ డిసీజ్ మరణానికి ప్రధాన కారణం, మరియు అధిక రక్తపోటు అ÷ఎఆలో సగానికి పైగా ఉంది. భారతీయ జనాభాలో హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగు తోంది. 2005లో 20.6 శాతం భారతీయ పురుషులు మరియు 20.9శాతం భారతీయ స్త్రీలు రక్తపోటుతో బాధపడుతున్నారని అంచనా వేయబడింది. ఈ సంఖ్య 22.9 నాటికి భారతీయ పురుషులు మరియు స్త్రీలలో 23.6 మరియు 2025కి పెరుగుతుందని అంచనా వేయబడింది. చికిత్స పొందిన రోగులలో 25.6శాతం మంది మాత్రమే వారి బిపి నియంత్రణలో ఉండటం ఆందోళనకు అత్యంత ముఖ్యమైన కారణం. అవగాహన లేకపోవడమే అత్యంత ముఖ్యమైన ప్రమాదం, అందుకే ఈ సంవత్సరం ప్రపంచ హైపర్‌టెన్షన్ డే యొక్క థీమ్ 'మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించుకోండి, ఎక్కువ కాలం జీవించండి. వివిధ మందులను టైట్రేట్ చేయడం ద్వారా రక్తపోటును నియంత్రణలో ఉంచడం నిరంతర పర్యవేక్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఇది హైపర్‌టెన్షన్ హైపర్‌టెన్షన్ కారణంగా భవిష్యత్తులో సంభవించే ఏదైనా తీవ్రమైన వ్యాధులను ముందస్తుగా నిరోధిస్తుంది.

## ముంబై విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

### బెదిరింపు మెయిల్ రాకతో పోలీసుల అప్రమత్తం

ముంబై : ముంబై విమానాశ్రయ పోలీసులకు బాంబు బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రసిద్ధ తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ ను పెల్చేస్తామని బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, ఈ ఇమెయిల్ నేరుగా పోలీసుల అధికారిక ఇమెయిల్ ఐడికి పంపబడింది. ఉగ్రవాది అఫ్జల్ గురు, సాయిబాబు శంకర్ ఉరిశిక్షలను బెదిరింపు మెయిల్‌లో దుండగులు ప్రస్తావించినట్లు సమాచారం. వారిద్దరిని అన్యాయంగా ఉరితీశారని ఆరోపిస్తూ..ముంబైలోని రెండు ప్రముఖ ప్రదేశాలపై దాడులు చేస్తామని బెదిరించినట్లు- అధికార వర్గాలు తెలిపాయి. బెదిరింపు ఈమెయిల్ అందిన వెంటనే ముంబై పోలీసులు రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. విమానాశ్రయం, హోటల్ ప్రాంగణాలను స్కాన్ చేయడానికి బృందాలను నియమించారు. రెండు ప్రదేశాలలో భద్రతను పెంచారు. ముంబైలోని కీలక ప్రదేశాలలో నిఘా పెంచినట్లు అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతానికి ఎటు-వంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని అధికారులు చెప్పారు. ఈమెయిల్ ద్వారా బెదిరింపు వెనుక ఉన్న వ్యక్తిని గుర్తించడానికి అధికారులు ప్రస్తుతం దర్యాప్తు చేపట్టారు.

## ఇష్టారాజ్యంగా బోర్ల తవ్వకాలు

### కలసివస్తున్న అధికారుల ఉదాసీనత

నిజామాబాద్ : అధికారుల్లో నెలకొన్న ఉదాసీనత వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా వాల్టాచట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. బోరు తవ్వకం సమంలో సమీపంలోని మరోబోరు, బావికి కనీసం 200 మీటర్ల దూరం పాటించాలి. కొత్తగా బోరుబావి వేసుకునే రైతు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా శాస్త్రీయపద్ధతులను అనుసరించి జియాలాజికల్ అధికారులు సర్వే నిర్వహిస్తారు. అధికారులు సూచించిన ప్రదేశంలో బోరుబావి పడకుంటే రూ.10వేల వరకు బాధిత రైతుకు బీమా సౌకర్యం లభిస్తుంది. అయితే రైతుల్లో నెలకొన్న అవగాహన లోపంతో తమ ఇష్టాను సారంగా బోరుబావులు తవ్వించి ఆర్థికంగా నష్టపోతున్నారు. రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల యజమాని రూ.10వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా బోరుబావులను తవుతున్న రిగ్గులను అధికారులు సీజ్‌చేయాల్సి ఉంటుంది. అలాంటి చర్యలేవీ లేకపోవడంతో రిగ్గుల యాజమాన్యాలు తమకు నచ్చిన ప్రదేశంలో బోరుబావి తవ్వకాలు చేపట్టి రైతుల నుంచి వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారు. బోరుబావుల తవ్వకం, చెట్లనరికివేత, నదులు, వాగుల నుంచి ఇసుకతీత, తాగునీటి వనరుల కలుషితం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడక పోగా, వాల్టా చట్టంలోని నియమనిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వర్షాభావంతో చాలాచోట్ల ఇష్టం వచ్చినట్లుగా బోర్ల తవ్వకం చేపడుతున్నారు. బోరుబావుల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ప్రతిబావి యజమానీ 10 రూపాయలను రెవెన్యూ కార్యాయలంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. పర్యావరణం, భూగర్భజలాలు, సహజవృక్షసంపద పరిరక్షణ కోసం వాల్టా చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అమలులో పారదర్శకత కొరవడి ఉల్లంఘన చర్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మధ్య అవగాహన లోపంతో చట్టం ఉల్లంఘనదారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెలువడుతున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకొని ప్రభుత్వం కొన్ని నిమయనిబంధనలు అందులో పొందుపరిచారు. మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీ-, గ్రామపంచాయతీల పరిధిలో చెట్లను పరిరక్షించి వాతావారణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు రెవెన్యూ, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలి. ఎవరైనా చెట్ల యజమానిచెట్లను తన అవసరాల కోసం పడ గొట్టాలనుకుంటే అధికారుల నుంచి అనుమతిపొందాలి. చెట్లను నరికివేసిన 30 రోజుల వ్యవధిలో సమీప ప్రదేశంలో రెండు మొక్కలు నాటాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులకు అప్పగించిన బాధ్యతలను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడంతో గ్రామాల్లోని సహజ అటవీ వృక్ష సంపద తగ్గుతున్నది. బొగ్గుబట్టీల వ్యాపారులు గ్రామశివారు భూముల్లోని చెట్లను నరికించి కాల్చడంతో తయారైన బొగ్గును ఇతరప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సమీపగ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. నీటి కలుషితంపై నియంత్రణ భూగర్భజలాలు కలుషితం కాకుండా నియంత్రిం చేందుకు అధికారులు చర్యలు చేపట్టడం లేదు.

## సీపీ ఆనంద్‌కు సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్ : ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ అవార్డును అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసారు. దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో అవార్డు అందుకున్న సీపీ దానిని సిఎంకు వివరించారు.. 138 దేశాలతో పోటీ-పడి ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్ గా నిలవడంపై సీవీ ఆనంద్ ను సిఎం రేవంత్ అభినందించారు. ఈ సందర్భంగా నగర పోలీసులను సిఎం అభినందించారు. ఇలాగే ముందుకు సాగాలన్నారు.

# సంపాదకీయం

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ పోరు చేపట్టాలి !

కాశ్మీర్ లేకుంటే పాక్ బతుక జాలదు. రాజకీయాల్లో రాణించాలంటే కాశ్మీర్ అంశం కావాలి. కాశ్మీర్ అంశం లేకుంటే మిలిటరీని పట్టించుకోరు. కాశ్మీర్ లేకుంటే ఉగ్రవాదులు మనజాలరు. ఇన్నిరకాలుగా కాశ్మీర్‌తో పాక్ రాజకీయాలు ముడిపడి ఉన్నాయి. దీనంతటికీ విభజన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం, కాశ్మీర్ విషయంలో నెహ్రూ అనుసరించిన మెతకవైఖరి కూడా కారణం. ఆ తరవాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ దీనిని కొనసాగించడం వల్ల కూడా కాశ్మీర్ రావణ కాష్టంలా మారింది. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటల తో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చిన ప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చ గొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు. కాశ్మీర్‌లో జరుగుతన్న హింసాకాండ వెనక పాక్ ప్రోద్బలం నిరంతరాయంగా సాగడానికి కాంగ్రెస్ పాలకులు దోహదపడ్డారు. అందుకే 370 ఆర్టికల్ తరవాత కాశ్మీరీల్లో ఇప్పుడిప్పుడే ఆత్మస్థయిర్యం వచ్చింది. బతకాడానికి అవకాశాలు వచ్చాయి. ఇంతకాలం ఉగ్రవాదులకు భయపడి బతికే వారు. ఇప్పుడే అక్కడా స్వేచ్ఛా పవనాలు వీచాయి. ఈ క్రమంలో దీనిని తట్టుకోలేని పాక్పహల్గామ్ దాడితో మళ్లీ చిచ్చు రగిల్చే ప్రయత్నం చేసింది. అయితే దీనికి ప్రభుత్వం దీటైన జవాబివ్వడం ద్వారా గతంలో లాగా మీ ఆటలు సాగవని మోడీ ప్రభుత్వం తేల్చిచెప్పింది. 370 ఆర్టికల్ రద్దు తరవాత ప్రశాంతంగా ఉంటున్న కాశ్మీర్‌లో ఈ మధ్యకాలంలో మళ్లీ ఉగ్రవాదుల బరితెగింపు మొదల య్యింది. పాక్‌లో ప్రభుత్వం మారినా పరిస్థితి మారలేదనడానికి ఇది నిదర్శనం. అడపాదడపా హిందువులు లక్ష్యంగా ఉగ్రమూకలు కాల్పులకు తెగబడుతూ ..పహల్గాం ద్వారా రక్తపుటేరులు పారించారు. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాను అడ్డం పెట్టుకుని అక్కడ రాచరికం అనుభవించిన అబ్దుల్లాలో, ముఫ్తీలు కూడా కాశ్మీర్‌లో తమ పెత్తనం కొనసాగేలా చూస్తుంటారు. కాశ్మీర్‌లో ఇప్పటికే 75శాతం పండిట్లను ఊచకోత కోసారు. ఉన్నవారు ఊరు విడిచి వెళ్లిపోయారు. దేశంలో ఎక్కడో ఓ చోట తలదాచుకుంటున్నారు. అయినా వారికి న్యాయం చేయాలన్న జ్ఞానం ఈ నేతలకు లేదు. కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొనడం అత్యావశ్యకం. అక్కడి అమాయక ప్రజలు ఉగ్రమూకల కారణంగా జీవితాలు కోల్పోరాదు. వారు ఏ మతం వారైనా సామాన్యులే అన్న విషయం గుర్తించాలి. అందుకే ఇక కాశ్మీర్ విషయంలో తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా కఠినంగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతు న్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ సమయంలో 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. పాక్‌ను దెబ్బ కొడుతూనే పివోకెను స్వాధీనం చేసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు కనుక ఏ మాత్రం తేడా వచ్చినా పాక్‌ను దెబ్బకొడుతూనే ఉండాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. జమ్మూ-కశ్మీర్ అంశంపై భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ స్వరాన్ని పెంచి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లక్ష్యంగా నినదించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇచ్చింది. ఉగ్రవాదం, పివోకెలే తమ అజెండా అని తేల్చింది. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు కనువిప్పు కలిగించాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంత కాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ స్పష్టం చేయడంతో పాటు, పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేసారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఉంటాయని తేల్చి చెప్పారు. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ కుట్ర పన్నుతోందని ప్రపంచం యావత్తూ గుర్తించిన నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎజెండాగా పనిచేయాలి. 370 రద్ధు తర్వాత ఇప్పుడు పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న వారి కలను సాకారం చేయాలి. పీవోకే రాజధాని ముజఫరాబాద్‌ను మనం స్వేచ్ఛగా సందర్శించే రోజు రావాలని ప్రార్థిద్దాం. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. పరిస్థితులు ఏమాత్రం చేయి దాటిపోకుండా భద్రతా బలగాలు కృషి చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పాక్ తన ప్రేలాపనలు ఆపడం లేదు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కొన్నేళ్లుగా కేంద్రం తీసుకున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. మరోమారు కాశ్మీర్‌లో వేలుపెట్టకుండా పాక్‌కు గట్టి బుద్ధి చెప్పాలి. అలాగే కాశ్మీర్‌లో ఉగ్రమూకల ఏరివేతను మరింత సవాల్‌గా తీసుకోవాలి. అక్కడ ఉగ్రవాదులు కాలుపెట్టకుండా కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రమూక లకు అండగా నిలుస్తున్న వారు ఎంతటి వారైనా బుద్ధి చెప్పాలి. స్థానికమప్రజల అండ లేకుండా చేయాలి. నాయకులైతే కోర్టు బోనులో నిలబెట్టాలి. వారికి ఆశ్రయం కల్పిస్తున్న వారిని గుర్తించి వారిని కూడా ఏరిపడేయాలి.

# కాశ్మీర్ పండిట్లలో భరోసా నింపాలి



### వారిని తిరిగి స్వస్థలాలకు రప్పించాలి
### పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

న్యూఢిల్లీ : బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడనుంది. పహల్గామ్ ఉగ్రదాడి, పాక్‌పై భారత్ చర్యలు, ఆపరేషన్ సిందూర్ తరవాత ఇక కాశ్మీర్ నేతల వైఖరి మారాలి. ముఖ్యంగా మెహబూబా ముఫ్తీ తనపాక్ అనుకూల వైఖరిని విడనాడాలి. ఫరూక్ అబ్దుల్లా కూడా మారాలి. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను ఆదినుంచీ గండికొట్టారు. అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలకు తోడు మెహబూబా ముఫ్తీ, అబ్దుల్లాలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు. అక్కడున్న పండిట్లను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. భారత్‌తో సంబధం లేకుండా కాశ్మీర్‌ను పెంచి పోషించారు. దీనికి ముమ్మాటికీ కాంగ్రెస్‌దే బాధ్యత. 370 రద్దుతో హురియత్ నేతలకు స్థానం లేకుండా పోయింది. అలాగే అక్కడి నుంచి తరిమి వేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. వారికి అక్కడే ఉద్యోగ, ఉపాధి కార్యాక్రమాలు కల్పించాలి. ఇప్పుడు అదొక పెద్ద టాస్క్‌గా తీసుకుని, దేశంలో ఎక్కడెక్కో ఉంటున్న పండిట్లను తిరిగి కాశ్మీర్‌కు చేర్చాలి. అక్కడి ముఫ్తీలు,అబ్దుల్లాలే ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచుకోవాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెడధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటు వాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం వచ్చినా అది సాకారం కావడం లేదు. కాశ్మీర్ సాధారణ స్థితికి రావాడం జీర్ణించుకోలేని ఉగగ్రమూకలు పండిట్లను మళ్లీ లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతున్నారు. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకుంటున్నా దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉండాలని కొందరు నేతలు కోరుకుంటున్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. రాజకీయ లబ్ధికి స్థానిక అవకాశాలను ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు.

# అడవిదొంగలపై కఠిన చర్యలేవీ?

### పోడుతో కోట్లాది వృక్ష సంపద ఖతం

ఆదిలాబాద్ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప అక్రమంగా తరలిపోతుంది. ఆదిలాబాద్ టేకు కలపకు ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అ క్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూ పాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధి కారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకుని వదిలి పెట్టడంతోపాటు ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళ్లు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళ్లు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు. వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే స్మగ్లర్లు అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణుల ను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధనదాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడంతో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. రిజర్వు ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వు ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.




## సంక్షేమం తెలంగాణను సంక్షోభంలోకి నెట్టారు

### మాజీ ఎంపి మాలోత్ కవిత

మహబూబాబాద్ : రైతు సంక్షేమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగిందని , కానీ కాంగ్రెస్ వచ్చాక దానిని పూర్తిగా విస్మరించారని మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. సకల జనుల అభ్యున్నతే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగిందని శనివారం నాడిక్కడ అన్నారు. రైతుల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతులకు అండగా నిలిచేలా పెట్టుబడి పథకం దేశం ఎక్కడైనా అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు. కానీ కాంగ్రెస్ సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని అన్నారు. కెసిఆర్ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలిచేలా పథకాలు అమలు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. నాయకులు తమ స్వలాభం కోసం, స్వార్థం కోసం సిద్ధాంతాలను విస్మరించడం వల్లే బిఆర్ఎస్ ఓడిందని స్పష్టం చేశారు. తండాలన్నీ కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలు జరిపిన ఘనత కెసిఆర్‌దన్నారు. ఇకపోతే ఏటా వర్షాకాలంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం మాయమయ్యిందని అన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గడంతో వర్షాలు సమృద్ధిగా కురువడం లేదన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే అందరూ మొక్కలు నాటడమే మార్గమని కెసిఆర్ గుర్తించారని అన్నారు. రైతులు వర్షంపై అధారపడి పంటలు పండిస్తారని వానలు కురవాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు.

## సంపదతో పాటే శత్రువుల రాక !

తిరుమల : మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకింరే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభపెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. ఔషధ సేవనంతో రోగవిముక్తి పొందవచ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉపాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించుకుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకుతాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది.



ఆధ్యాత్మికం

# దేవుని పేరుతో బిజినెస్..!

- గ్రామంలోకి ప్రవేశించడానికి100 రూ" వసూళ్లు"
- పుష్కరాల్లో వసూళ్లపై సాధువుల ఆగ్రహం
- సన్యాసుల వద్ద పైసలుంటాయా.?



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 17 హైదరాబాద్ న్యూస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద జరుగుతున్న సరస్వతీ నది పుష్కరాల నిర్వహణపై సాధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల కోసం రూ. 33 కోట్లు ఖర్చు చేశామని ప్రభుత్వం చెబుతున్నా, ఎక్కడా సరైన వసతులు కనిపించడం లేదని వారు మండిపడ్డారు. వాహనాలు కాళేశ్వరం గ్రామంలోకి ప్రవేశించడానికి రూ. 100 వసూళ్లు చేస్తున్నారని సాధువులు తెలిపారు. ఆలయంలో స్వామి వారి దర్శనానికి వెళ్తున్న తమను ఈఓ మహేశ్ అడ్డుకుని, సన్యాసులైనా రూ. 100 టికెట్ తీసుకోవాలని, లేకపోతే దర్శనానికి అనుమతించ బోమని చెప్పడం ఆగ్రహం వ్యక్తం చేశారు. "సన్యాసుల వద్ద పైసలు ఉంటాయా? డబ్బులు ఉన్నవారికే దైవ దర్శనమా? పేదలను దర్శనానికి అనుమతించరా? దేవాలయాలతో బిజినెస్ చేస్తున్నారా?" అంటూ సాధువులు ప్రభుత్వాన్ని, దేవాదాయ శాఖను ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన తీరు మార్చుకుని పేదల వద్ద డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని వారు సూచించారు.

## గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదాపాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగు పరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రొటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీమీరుశాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?

సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆంద్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో జిల్లా బాస్

◆ బైక్ పై ప్రయాణిస్తూ ట్రాఫిక్‌ను చక్కదిద్దిన కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే





**జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి, మే 17(హైదరాబాద్ న్యూస్):** సరస్వతి పుష్కరాల నేపథ్యంలో మూడో రోజున కాళేశ్వరానికి భక్తుల రద్దీ తీవ్రంగా పెరిగింది. వీకెండ్స్ కావడంతో వాహనాల్లో భారీగా భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. దీంతో మహదేవపూర్, కాళేశ్వరం రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలను క్రమబద్ధీకరిం చేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ లు బైకుపై తిరుగుతూ వాహనాలను పంపించే పనిలో నిమగ్నం అయ్యారు శనివారం వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరుకుంటున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి ఈదురు గాలులు రావడంతో పుష్కర ఘాట్ తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతులను పునరుద్దరించే పనిలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు నిమగ్నం అయ్యారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులు తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించారు. అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలుల కారణంగా టెంట్లు నేలకూలిపోగా వాటిని సవరించే పనులను అర్ధరాత్రి నుండి ప్రత్యక్షంగా కలెక్టర్, ఎస్పీలు హాజరయ్యారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయన్న సమాచారం అందుకున్న జిల్లా ఉన్నతాధికారులు ఇద్దరు తమ కాన్వాయిలను పక్కన పెట్టి బైకుపై తిరుగుతూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టించారు. శని, ఆది వారాల్లో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంటుందని అంచనా వేసి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు,

# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..? ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.



# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు



నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంత రాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగు పరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

# రైల్వే గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలి

◆ ఎన్నో సంవత్సరాలుగా నుంచి ఉపాధి పొందుతున్నాం ◆ పార్సల్ సర్వీస్ రద్దు చేస్తే హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతాయి ◆ గూడ్స్ పార్సెల్ సర్వీస్ కొనసాగించి రైల్వే గుడ్ షెడ్ హమాలీలను ఆదుకోవాలి ◆ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్‌కి వినతిపత్రం అందజేసిన పెద్దపల్లి రైల్వే హమాలీ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్ యాదవ్

**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుండి సుదూర ప్రాంతాలకు ప్యాసింజర్ రైళ్లలో ఎగుమతి దిగుమతి రవాణా చేసే మోటార్ సైకిల్, స్వీట్లు, కూలర్ మెటీరియల్, చేపలు,రొయ్యలు,మొదలగునవి భద్రత లేదనే సాకుతో గూడ్స్ పార్సెల్ రవాణా సర్వీస్ నిలిపివేయగా పెద్దపల్లి రైల్వే స్టేషన్లో గూడ్స్ పార్సిల్ సర్వీస్ ను యధావిధిగా కొనసాగించి గూడ్స్ షెడ్ హమాలి కార్మికులను ఆదుకోవాలని రైల్వే అమాలి కోపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్ శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ గారిని కలిసి గూడ్స్ షెడ్ హమలి కార్మికుల పలు సమస్యలపై మెమోరాండం అందజేశారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గత 60 సంవత్సరాల క్రితం నుంచి రైళ్లలో పప్పులు, ఉప్పు, ఉల్లిగడ్డలు, చక్కెర మిర్చి, రొయ్యలు,మోటార సైకిల్స్, తడకలు దాలలు మొదలగును వాటిని రైళ్లలో ఎగుమతి దిగుమతి గూడ్స్ పార్సెల్ చేస్తూ తాత తండ్రుల నుంచి నేటి వరకు ఉపాధి పొందుతున్నారని కానీ గత కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గూడ్స్ పార్సిల్ రవాణా రద్దు చేసినట్లు ఆలస్యంగా అధికారులు పేర్కొన్నారని గూడ్స్ పార్సిల్ సర్వీసును యధావిధిగా కొనసాగించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు అవసరాల దృష్ట్యా హైదరాబాద్ నాగపూర్ తిరుపతి తదితర ప్రాంతాలకు వస్తువులను పార్సిల్ చేయుటకు పెద్దపల్లి రైల్వే గూడ్స్ పార్సిల్ అనుకూలంగా ఉండేదని, కానీ ఇప్పుడు రామగుండం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా ప్రజల అవసరాల నిమిత్తం గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలని నాయకులు, వ్యాపారులు, ప్రయాణికులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించారని పేర్కొన్నారు. రైల్వే గూడ్ షెడ్ హమలి కార్మికుల సౌకర్యార్థం రైల్వే వారు విశ్రాంతి భవనం నిర్మించారని కానీ సరైన నీటి సౌకర్యం కల్పించలేదని, త్రాగునీటి సౌకర్యం అసలే లేదని కార్మికుల సైకిల్లు, మోటార్ సైకిల్ లకు రక్షణ లేకపోగా ఎండలోనే ఉంటున్నాయని, హమాలి విశ్రాంతి గది వెనకాల డ్రైనేజీ నీళ్లతో దుర్గంధం వెదజల్లుతూ కార్మికులు భోజనం చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని కావున హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలైన నీరు, త్రాగునీరు, వెహికల్ స్టాండ్, సౌకర్యాలు కల్పించాలని, దుర్గంధం పెద్ద చదువుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దహమాలీల విశ్రాంతి భవనం ముందు ఆహ్లాదకరంగా గ్రసరి నాటారని, కానీ సరైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో పందులు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, చీకటి అయిందంటే మందుబాబుల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని, రానున్న రోజులలో ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే అవకాశాలు ఉన్నాయని, కావున విశ్రాంతి భవనం ముందు గ్రసరికి సరియైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే హమాలి సంఘం డైరెక్టర్లు చిట్టవేణి మోహన్, చిట్టవేణి శ్రీశైలం, దాగేటి రవి, పాలేటి వెంకటేష్, దాగేటి శ్రీనివాస్, బ్యాచ్ పెద్దమనుషులు రాజేశం, సంపత్, రాజ్ మార్, రాజు, రాజేందర్, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మాట తప్పితే కోర్టుకీడుస్తం మరమ్మత్తు పనులు నాణ్యతగా చేయాలి

- పాడైన వస్తువులు కొత్తవి కొనివ్వాలి • నాగేపల్లి సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది సింగరేణి సేకరించాలి
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యానారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు కుమార్‌యాదవ్, తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు



**రామగిరి, మే 17:** సింగరేణి బ్లాస్టింగ్ విధ్వంసంతో నాగేపల్లిలో దెబ్బతిన్న ఇండ్లను పూర్తి స్థాయిలో సర్వే చేసి మరమ్మత్తు పనులను నాణ్యతగా చేపట్టాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలులు డిమాండ్ చేశారు. శనివారం దెబ్బతిన్న ఇండ్లను, సింగరేణి మరమ్మత్తు చేపట్టిన ఇండ్లను పరిశీలించిన వారు అనంతరం విలేకరులతో మాట్లాడారు. బ్లాస్టింగ్ విధ్వంసం జరిగిన రోజున బాధితులకు న్యాయం జరుగాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థులంతా రోడ్డెక్కి దిగ్బంధం చేస్తే పోలీసు అధికారులు సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావును తీసుకువచ్చి హామీ ఇప్పించారని తెలిపారు. అందులో భాగంగా తప్పంతా తమదే అని క్షమించమని కోరడంతో పాటు దెబ్బతిన్న ఇండ్లన్నింటిరీ మరమ్మత్తు చేపడుతామని, ఒక రేకు పగిలితే మొత్తం రేకులు కొత్తవి వేసి మరమ్మత్తు చేయడంతో పాటు దెబ్బతిన్న వస్తువులను కొత్తవి కొనిస్తామని మాటిచ్చారన్నారు. కానీ ప్రస్తుతం మరమ్మత్తు పనులు నాసిరకండా ఉంటున్నాయని, దెబ్బతిన్న వాటి స్థానంలో మాత్రమే కొత్తవి వేస్తామని కొర్రీలు పెడుతున్నారని వారు ఆరోపించారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం కొత్తవి కాకుండా రిపేర్ చేయిస్తామంటున్నారని మాట తప్పితే కోర్టుకీడుస్తామని హెచ్చరించారు. జీఎం హామీ ఇచ్చిన రోజున నాగేపల్లి గ్రామ ప్రజలు మంచితనంతో జీఎంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయాలని కోరలేదని, కానీ జీఎం మాత్రం మాట నిలబెట్టుకోకుండా బేరాలు ఆడుతున్నారని, ఇలాగే పూర్తి స్థాయిలో నాణ్యతగా మరమ్మత్తులు చేపట్టడంతో పాటు వస్తువులు కొత్తవి కొనివ్వకపోతే సింగరేణిపై కోర్టులో ప్రైవేట్ కేసు వేసి క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కాలువ మళ్లింపు పనులను తక్షణం నిలిపివేయాలని, సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది కాబట్టి సింగరేణి సీ బ్లాక్‌ను సేకరించి సీ బ్లాక్ ప్రజలకు పునరావాసం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బాధ్యతంతా నాదే అని వ్యక్తిగతంగా హామీ ఇచ్చిన ఏసీపీ రమేష్ ఈ పనులన్నీ పూర్తయ్యే వరకు తన బాధ్యతను గుర్తుంచుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సెంటినరీకాలనీ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు వేగోలపు శ్రీనివాస్, చిట్టెంపల్లి అనిల్, కొండవేన ప్రభాకర్, కొండవేన సుధాకర్, పోలు సంతోష్, చంటి, సంతు, మల్యాల సారయ్య, మల్యాల బాపు, కలవేన వెంకటేష్, మల్యాల శ్రీనివాస్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

- ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయం
- ముస్తాబైన దేవాలయం





**రామగిరి మే 17:** కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిపల్లెలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం నుండి నుండి ప్రారంభ మవుతుందని నిర్వాహకులు తెలిపారు. 18న ఆదివారం రోజు 9 గంటల ఐదు నిమిషాలకు శ్రావణ నక్షత్ర యుక్త మిధున లగ్నమున పిల్లి పల్లెలో గల పెద్దమ్మ దేవాలయంలో వేద స్వస్తి శాంతి పాలెం ప్రతిష్ట సంకల్పం కలశ గౌరీ భూపతి పూజ స్వస్తి నిర్వహించడం జరుగుతుంది. అలాగే పుణ్య వాచకం పంచ గర్య పాశన రక్షాబంధనం యాగశాల ప్రవేశం నవగ్రహ వాస్తు క్షేత్రపాల సర్వతో భద్ర మండల దేవతా స్థాపనలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు మండల స్థాపనలు జలదివాసం హారతి పుష్పం నాలుగు గంటలకు మహాసనాపన స్థాపిత దేవతల ఆహ్వానములు గణపతి హెూమం మూల మంత్ర పవనములు రుద్ర హెూమం తదితర వాటిని నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఆరు గంటలకు కుంకుమ పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును. ఈనెల 19న జగదాంబ మూర్తి మంత్ర ప్రతిష్టాపన శాంతి హెూమం మహా అన్న ప్రసన్న వితరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే జూన్ 1న ఆదివారం రోజున పోచమ్మ బోనాలు గావు బలి. రెండో తేదీన ముదిరాజుల కుటుంబ సభ్యులకు మైల లు తీసుకొనుట ఊరు తిరిగే కార్యక్రమం అనంతరం రాత్రి పెద్దమ్మతల్లి ఒగ్గు కథ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మూడో తేదీన ఊరు పోచమ్మ లకు శుద్ధి నిర్వహిస్తారు. నాలుగో తేదీన పెద్దమ్మ బోనాలు పూల బాంధవులు తీస్తారు. ఐదున గురువారం రోజు బలి కార్యక్రమం మరియు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ముగింపు ఉంటుందని స్పష్టం చేశారు. కాగా ఆలయంలో వివిధ విగ్రహాల ను ఏర్పాటు చేశారు ఇందులో ధర్మరాజు భీముడు అర్జునుడు నకులు డు సహదేవుడు పంటి విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిషాపనకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు.

## గోపాల్ పూర్‌లో రూ. 75 లక్షలు నిధులు గోల్ మాల్

- బాధ్యులైన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి



**రామగిరి మే 17 :-** మంథని మండలం గోపాల్ పూర్ గ్రామపంచాయతీకి సంబంధించి 2019 నుండి 2023 వరకు సుమారు రూ. 75 లక్షల అవినీతి జరిగిందని అట్టి అవినీతిపైన గతంలో ఫిర్యాదు చేయడం జరిగిందని దానికి అధికారులు స్పందించి గత సంవత్సరాల కాలంలో పనిచేసిన నలుగురు కార్యదర్శులలో కేవలం ప్రవీణ్ కుమార్ కార్యదర్శి పైన చర్యలు తీసుకున్నారని మిగతా ముగ్గురు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ చంద్రు రాజమల్లు శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు సదయ్య, భాగ్యలక్ష్మి, సతీష్, శ్రీనివాస్ లు అధికార దుర్వినియోగం పాల్పడిన వారిలో ఉన్నారని వీరందరి పైన పంచాయతీరాజ్ ఆక్ట్ 2018 అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అవినీతికి పాల్పడిన వారి నుండి నిధులు రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీ ఐ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు...



**జమ్మికుంట మే 17:** జమ్మికుంట పట్టణ సిఐ గా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ ను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి, దేశిని రాధ సధానందం, ఎలగంతుల సరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, పొనగంటి సారంగం, కుదాడి రాజయ్య, గుల్లి పూలమ్మ మొగిలి, దిడ్డి రామ్మోహన్, రవి కంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తరు

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బూడిద గణేష్



**రామగిరి మే 17:** మంథని మండలం పోతారం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని గ్రామ సభలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. కానీ ఈ గ్రామంలో ఒక్క కూలి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఇంకెప్పుడు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని బూడిద గణేష్ ప్రశ్నించారు. అలాగే ఉపాధి కూలీలకు నెలల తరబడి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చే కూలి కూడా పడడం లేదని ఉపాధి సమస్యల పరిష్కారానికి ఈనెల 20న మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ ఆర్ల సదానందంతో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఎంతో మేలు చేసే విధంగా సింగరేణి చర్యలు

- మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి
- ఆర్జి-త్రీ,ఓసిపి-టు ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్



**రామగిరి మే 17:** సింగరేణి ఆధ్వర్యంలో రేపు ఆదివారం రోజున నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జి-త్రీ, ఓసిపి-టు పిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్ అన్నారు పెద్దపెల్లి మంచిర్యాల జిల్లాల నిరుద్యోగ యువతీ యువకుల కోసం సింగరేణి సంస్థ రామగుండం 1, 2,3, ఏరియాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ మెగా జాబ్ మేళాను గోదావరిఖని పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 18వ తారీకు ఆదివారం ఉదయం 8 గంటల నుండి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే 18 నుండి 30 ఏళ్ల లోపు ఉండి ఏడవ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హు లన్నీ తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇదే నిరుద్యోగులకు ఎంతో మేలు చేసే విధంగా సింగరేణి చర్యలు తీసుకుంటుందని అన్నారు. కావున నిరుద్యోగ యువతి యువకులు మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జి-త్రీ,ఓసిపి-టు ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

## రైతులకు అందుబాటులో జీలుగా విత్తనాలు



**రామగిరి మే 17:-** మంథని రైతు సేవా కేంద్రాలలో పచ్చి రొట్టె జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ సహాయ సంచకులు అంజనీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 30 కిలోల జీలుగా విత్తనాల బస్తాలు అందుబాటులో ఉన్నాయని, కిలో జీలుగులు మొత్తం 142.5 రూపాయలు, ప్రభుత్వం 50% సబ్సిడీ పోను 71.25 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. 30 కిలోల బస్తాకు 2,137.50 రూపాయల అని, రెండున్నర ఎకరాలకు 30 కిలోల బస్తా సరిపోతుందని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ అధికారిని సంప్రదించగలరని ఆమె సూచించారు.

## విద్యుత్‌ను పునరుద్ధరించిన సిబ్బంది



**రామగిరి మే 17:** కమాన్ పూర్ మండలంలోని సిద్ది పల్లె గ్రామంలో విద్యుత్ సిబ్బంది విద్యుత్ ను పునరుద్ధరించారు. శుక్రవారం రాత్రి ఒకేసారి భారీ వర్షంతో పాటు గాలి దుమారం రావడంతో కమాన్ పూర్ నుండి సిద్ధిపల్లెకు వెళ్లే విద్యుత్ లైన్ పై చెట్ల కొమ్మలు విరిగిపడడంతో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. దీంతో ఏఈ అశోక్ ఆదేశాల మేరకు లైన్ ఇన్ ఆ స్పెక్టర్ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో లైన్మెన్ కలవేన ఓదెలు గోస్కుల మొగిలి నల్లవెల్లి జలపతి పడాల కుమార్ మహంకాళి శ్రీనివాస్ సునీల్ సంతు లు ఆగమేఘాల మీద విద్యుత్ తీగల పై ఉన్న కొమ్మలను తొలగించారు. ఈ చెట్లతో గాలి దుమారం వచ్చిన సమయంలో విద్యుత్కు అంతరాయం ఏర్పడేది. దీంతో విద్యుత్ తీగల వద్ద ఉన్న కొమ్మలను తీసివేసి విద్యుత్ పునరుద్ధరించారు.

## బాసర ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సంజీవ్ పై దాడి తీవ్రంగా ఖండిస్తున్నాం

- దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి
- టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల డిమాండ్



**రామగిరి, మే 17:** నిర్మల్ జిల్లాలోని పవిత్ర బాసర ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ సంజీవ్ పై జరిగిన దాడిని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (టిబిఎస్ఎస్ఎస్) పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ సంఘ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారధి తెలిపారు. దైవసేవలో నిమగ్నమైన బ్రాహ్మణ పూజారి సంజీవ్ పై దాడి చేయడం అమానుషమని, మరొక మారు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడికి సంబంధించిన పూర్వపరాలు పరిశీలించి పూర్తి సమాచారాన్ని తెలుసుకొని అర్చకులపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డాక్టర్ సముద్రాల విజయసారథి కోరారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి 10 వేల రూపాయలు అందజేత



**రామగిరి ) మే 17:** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయానికి 10, 116 రూపాయలను గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్ శనివారం అందజేశారు.తనవంతుగా పెద్దమ్మ తల్లికి సహాయం చేయడం జరిగిందని శంకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లి శేఖర్, మబ్బు శంకర్, పిడుగు భీమలింగు, పిట్టల తిరుపతి, పిల్లి రాజు,చెప్పాల సమ్మయ్య, చొప్పరి సది, పిడుగు స్వామి, చొప్పరి సంతు ,పిట్టల బాలకృష్ణ, చొప్పరి ఓదెలు, పిల్లి మల్లయ్య, పిట్టల సది పిల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి ఊరేగింపు



**రామగిరి మే 17:** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్టాపనలో భాగంగా పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని శనివారం పిల్లి పల్లెలో ఊరేగించారు. ఇందులో భాగంగా ముందుగా భాజా భజంత్రీల మధ్య గ్రామంలో తిరుగుతూ పాలపో రక ను ఊరేగించారు. అనంతరం దేవాలయం వద్ద పచ్చని పందిరి వేశారు. మహిళలు పచ్చని పాల పోరక వెంట మంగళ హారతులతో ఊరేగించారు. కాగా రెండు రోజులపాటు పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ముదిరాజ్ కుల బాంధవులు తెలిపారు.

## బెజ్జంకిలో బిజెపి నాయకుల తిరంగయాత్ర.....!



**బెజ్జంకి,మే 17,:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో శనివారం తిరంగయాత్రను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ హాజరై మాట్లాడుతూ....ఆపరేషన్ సింధూర్ ఒక అద్భుతమైన పోరాటం విజయమని దేశ రక్షణ వ్యవస్థను ప్రపంచానికి చాటి చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ అమరులైన దేశ సైనికుల పట్ల సానుభూతి తెలియజేస్తూ ఇచ్చిన పిలుపుమేరకు మండలకేంద్రంలో తిరంగయాత్ర నిర్వహించి మద్దతు తెలుపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం, నాయకులు కొత్తపేట రామచంద్రం గైని రాజు సాన వేణు ఓగ్గు కనకయ్య, వద్లూరి సాయిలు, వద్లూరి శ్రీనివాస్, బిరం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన.. ఎంసిపల్లి తహశీల్దార్ వెంకటనర్సింహ రెడ్డి



**శామీర్ పేట, మే 17 :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవకతవకలుజరగకుండా చదవాల్సిందిగా.. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలిస్తున్న తహశీల్దార్ వెంకటనర్సింహ రెడ్డి. శనివారం మూడు చింతలపల్లి మండలంలోని జగ్గంగూడ, సంపన్ బోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంసిపల్లి తహశీల్దార్ సందర్శించారు. ధాన్యం, తూకం, టాబ్ లో నమోదు, ధాన్యం తరలింపు, మిల్లులో అన్లోడింగ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం నిబంధనలు మేరకు కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు.

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం

కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్థాలను పరిశీలిస్తే

# దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే ‘పుట్ట’ గతులు ఉండవు

- రొంపి కుంట గ్రామాన్ని ఫైలెట్ ప్రాజెక్టు ఎంపిక చేసిన మంత్రి
- రాజకీయ బిక్ష పెట్టిన కుటుంబాన్ని విమర్శిస్తే సహించం



**రామగిరి మే 17:** దుద్దిళ్ళ కుటుంబాన్ని పుట్ట మధు విమర్శిస్తే పుట్టగతులు ఉండవని రొంపి కుంట కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామం కాంగ్రెస్ నాయకులు శనివారం విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాదరావుతో ఓనమాలు నేర్చు కాంగ్రెస్ పార్టీతోనే జెడ్పిటిసి ఎంపీపీ అయ్యావని పేర్కొన్నారు. గత 16 నెలల్లో వేంపిగుంట గ్రామానికి 50 లక్షలు మంత్రి శ్రీధర్ బాబు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పరిపాలన కాలంలోనే అభివృద్ధి చెందుతూ వచ్చిందని, గత 16 నెలల కాలంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సంపూర్ణ సహారంతో రూ, 50 లక్షల నిధులు మంజూరయ్యాయని రొంపికుంట గ్రామ కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వెల్లడించారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్తిపాదనతోనే రొంపికుంట గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఫైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలోనే రొంపికుంట గ్రామంలో ఇందిరమ్మ గృహాలు 200లకు పైగా మంజూరు అయ్యాయన్నారు. ఇందులో ఇప్పటికే 50 మంది ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభించారని, ఇందులో కొంత మందికి మొదటి విడతగా రూ, లక్ష చొప్పున వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం కూడా జరిగిందన్నారు .రొంపి కుంట గ్రామ అభివృద్ధి కి మంత్రి శ్రీధర్ బాబు ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. దుద్దిల్ల కుటుంబంతోనే పుట్ట మధు రాజకీయంగా ఎదిగాడని నేడు వారి కుటుంబాన్ని విమర్శించే నైతిక హర్హత లేదన్నారు. పుట్ట మధు ఎమ్మెల్యే గా, జడ్పి చైర్మన్‌గా పదవులు నిర్వహించిన పదేళ్ల కాలంలో రొంపికుంట గ్రామ అభివృద్ధి కి చేసింది శూన్యమన్నారు. రొంపికుంటలో మరోమారు పుట్ట మధు మీటింగులు పెడితే.. పరిణామాలు వేరే విధంగా ఉంటాయని, ఇక పై దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శ్రీధర్ బాబుకు మా రొంపికుంట గ్రామం పై ఉన్న మమకారంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించారు, పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టారు. ఊరు అభివృద్ధికి శ్రీధర్ బాబు ఆశీస్సులతో అభివృద్ధి పురోగతి సాధిస్తూ.. ముందుకు సాగుతుందని వెల్లడించారు.మచ్చలేని నాయకుడుమంత్రి శ్రీధర్ బాబు.. అని కొనియాడారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారని, ఇప్పుడు గింజ కటింగ్ లేకుండా దాన్యం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, రైతు బరోసా.. అందిస్తున్నాం.. రైతులకు బోనస్ అందజేస్తున్నాం.. రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంతోషంగా ఉన్నారాన్నారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రొంపకుంట గ్రామ అభివృద్ధికి చేసిందేమిటో చెప్పగలరా.. మీ హయాంలో నయాపైసా అభివృద్ధి జరగలేదని వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల నరేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కట్క%శీ% రవీందర్, కట్క%శీ% నారాయణ, కోల నర్సాగౌడ్, కమ్మగోని మల్లయ్య గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, గుమ్మడి సతీష్, బాద్రపు శంకర్, చొప్పరి గట్టయ్య, తాళ్ళ లక్ష్మీనారాయణ, గుమ్మడి వెంకన్న, వద్లకొండ అభి, గుమ్మడి రాజ్ కుమార్, కోల సత్తయ్య గౌడ్, వద్లకొండ నర్సయ్య గౌడ్, పడాల మల్లేష్, పులిపాక మొండి, గన్నెవరపు నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం చెయ్యండి-ఆరోగ్యంగా ఉండండి

- రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు
- అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు

**రామగిరి, మే 17:-** ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని జి.యం. కార్యాలయం నందు నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం-ది ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, విశిష్ట అతిథిగా హెచ్.ఆర్.డి జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి హాజరై ప్రారంభించారు. ముందుగా రక్తపోటుపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన కర పత్రాలను ఆవిష్కరించి, ఉద్యోగులకు అందజేశారు. అనంతరం సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ విభాగాధిపతి డాక్టర్ కల్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయంలో పని చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు బి.పి, షుగర్ పరీక్షలు చేసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిర్ణీత కాల వ్యవధిలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ, వైద్యుల సలహా మేరకు ఆహార అలవాట్లు పాటిస్తూ, వారు సూచించిన విధంగా ఔషధాలు వాడాలని కోరారు. ఆరోగ్యపరంగా ఏవైనా సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. అలాగే ప్రతిరోజు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం లాంటి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్ కుమార్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం కార్యదర్శి గ్రంధి శ్రీనివాసరావు, ఎస్వోటుజియంలు బండి సత్యనారాయణ, బి.వి.సత్యనారాయణ, విభాగాధిపతులు పి.శ్రీనివాసులు, రామ్మోహన్, కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, నాగేశ్వరరావు, సుధాకర్, ఐలయ్య, డాక్టర్ రామకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయాలి
- తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి




**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా 2 వ మహాసభలు జరిగాయి. పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షతన, సమన్వయ కర్తగా గాండ్ల మల్లేశం వ్యవహరించారు. సభలో పాల్గొన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మంథని సంజీవ రావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బి. రమాదేవి మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్ట్ ల విధ్వంసం, ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల శ్రమ దోపిడీ, దళితులపై, మైనారిటీ వర్గాలపై దాడులు, రాజ్య హింసకు వ్యతిరేకంగా జిల్లా కమిటీ పోరాటాలు నిర్వహించిందని అన్నారు. కామ్రేడ్ బెల్లి లలిత, మద్దిలేటి, నల్ల వసంత్, ఆకుల భూమన్న, గద్దర్ అమరత్వంతో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా జరిగాయాని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ఎత్తివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారంలో అన్యాక్రాంతమైన భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని తీర్మానించారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా పులిపాక రవీందర్, ఉపాధ్యక్షులుగా గాండ్ల మల్లేశం, సభ్యులుగా రాజు, అంజన్న, సుధాకర్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి, విరసం కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఎరుకల రాజన్న, జైపాల్ సింగ్, పీక కిరణ్, పుల్ల సుచరిత, శ్రీపతి రాజగోపాల్ గూళ్ల రాజు, బత్తూరి ఆంజనేయులు, పొన్నం రాజమల్లయ్య, సుధాకర్, సరేందర్, రామిళ్ల బాపు, గట్టన్న, జగన్, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్ర మక్కాకు వెళ్తున్న ముస్లిం సోదరులు

### - యాత్ర ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**శామీర్ పేట, మే 17 (:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబుద్దిన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ముస్లింలకు పవిత్రమైన యాత్ర హజ్ యాత్ర మక్కా కు వెళ్తున్న ముస్లిం సోదరులను సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి హజ్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం శామీర్ పేట చెందిన హజ్ కమిటీ సభ్యుడు మహమ్మద్ ముజీబుద్దిన్, హజ్ కమిటీ చైర్మన్ కుశ్రో పాషా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చనీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

# తెలంగాణ మీసేవ ఆపరేటర్ల సంక్షేమం కోసమే టీఎంఓఏ కృషి..

◆ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన్ ప్రసాద్ ◆ శామీర్ పేటలోని బృందావన్ ఇన్లో రాష్ట్ర నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ







**శామీర్ పేట, మే 17 :** రాష్ట్రంలోని మీసేవ ఆపరేటర్ల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా టీఎంఓఏ ప్రత్యేక కృషి చేస్తున్నదని తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల జీవన్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం శామీర్ పేటలోని బృందావన్ ఇన్ లో రాష్ట్ర నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా కొత్త కిరణ్ కుమార్, కోశాధికారిగా గొట్టిపర్తి శ్రీకాంత్ లతో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అన్నమరాజు రాఘవేందర్ రావు ప్రమాణం చేయించారు. అనంతరం కార్యనిర్వహక అధ్యక్షులుగా బూర అశ్విన్ గౌడ్, దాస జగదీశ్వర్, కొండడొల్ల లక్ష్మీనారాయణ, దాస్యపు రాజు లతోపాటు కార్యవర్గం మొత్తం ప్రమాణ స్వీకారాలు నిర్వహించి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టీఎంఓఏ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దశమ వార్షికోత్సవ ఉత్సవాల ను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల జీవన్ ప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మీసేవ ఆపరేటర్ ఆర్థిక అభ్యున్నతికి నూతన ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను, సేవలను నేరుగా ప్రజలకు, రైతులకు నేరుగా అందిస్తున్న మీసేవ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సేవలన్నిటిని మీసేవ ద్వారా ప్రజలకు అందించే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలని కోరారు. అతి ముఖ్యంగా రైతన్నలకు అండగా నిలిచే దిశలో భాగంగా వన్ బి, పహాని సేవలను పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న కమిషన్ పెంపు ఫైల్ ను తొందరగా క్లియర్ చేసి మీసేవ ఆపరేటర్లకు అండగా ఉండాలని కోరారు. అలాగే మీసేవ కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు హై స్పీడ్ బ్రాడ్బండ్ ఇంటర్నెట్ సేవలను అందించాలని కోరారు. **టిఎంఓఏ రాష్ట్ర నూతన కమిటీ..** రాష్ట్ర అధ్యక్షులుగా బత్తుల జీవన్ ప్రసాద్, వ్యవస్థాపక అధ్యక్షులుగా రాఘవేంద్రరావు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బూర అశ్విన్ గౌడ్, దాస జగదీశ్వర్, కొండడోల్ల లక్ష్మీనారాయణ, దాస్యపు రాజు, ప్రధాన కార్యదర్శిగా కొత్త కిరణ్ కుమార్, కోశాధికారిగా గొట్టిపర్తి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా వాసం భూమేశ్వర్, మల్లు కోటేశ్వర రావు, పనస చంద్రశేఖర్, గుండె యాదగిరి, శివకుమార్, నవీన్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా మహమ్మద్ అబ్దుల్ గపూర్, మహమ్మద్ నాసిర్ అహ్మద్, పరిపూర్ణ చారి, కాంటెకార్ అనిల్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మహేందర్, సతీష్ రెడ్డి, సాయి శాంతన్, సతీష్, అనిల్ కుమార్, కురిమిళ్ళ మహేష్, కార్యవర్గ సభ్యులుగా గోపి, గంగారెడ్డి, శ్రీనివాస్, రఫీక్ ఉర్ రహమాన్, గంగిశెట్టి రతన్ కుమార్, లీగల్ అడ్వైజర్స్ గా తుమ్మల జయంతి, ప్రజ్వల్ రెడ్డి, టెక్నికల్ అడ్వైజర్స్ గా బలవంతరావు, రాజేశ్వర్, మీడియా కన్వీనర్స్ గా చిలుముల వేణు, సాగర్ బాబు లతో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన్ ప్రసాద్ ప్రమాణం చేయించి బాధ్యతలను అప్పగించారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

◆ పెద్దపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్





**పెద్దపల్లి ప్రతినిధి :** అమృత్ భారత్ ఆధునిక రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ పరిశీలించారు. శనివారం పెద్దపల్లి రైల్వే జంక్షన్ సందర్శించిన ఆయన రైల్వేస్టేషన్ నూతన స్టేషన్ బిల్డింగ్ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలలో అధికారులతో కలియతిరిగి పనుల యొక్క పురోగతిపై సమీక్షించారు. స్టేషన్లో నిర్మాణం అవుతున్న ఎక్సలేటర్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, మాడ్రన్ వాష్రూమ్స్ పనులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రెండవ నెంబర్ ప్లాట్ఫారం లోని సిగ్నల్ సిస్టం రూమ్ సందర్శించి సిగ్నల్ వ్యవస్థ పనితీరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్లో గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలని రైల్వే హమాలి కోఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్ గుడ్ షెడ్ హమాలి కార్మికుల సమస్యలపై మెమోరాండం అందజేశారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ ఎన్ డి తివారి పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో పలు ఎక్స్ ప్రెస్ రైళ్ళ ను నిలుపాలని మెమోరాండం అందజేశారు. సానుకూలంగా స్పందించిన జిఎం అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నత అధికారులు, స్టేషన్ సూపరిండెంట్, రైల్వే భద్రత అధికారులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భార్య చనిపోయిన మనస్తాపంతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**ధర్మపురి, మే 17,:** భార్య చనిపోయినదనే మనస్తాపంతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం ధర్మపురిలో చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన రాయిశెట్టి సాయిలు భార్య రెండు సంవత్సరాల క్రితం చనిపోయిందని అప్పటినుంచి భార్య చనిపోయిన బాధలో అతడు తీవ్రమైన మనోవేదనకు గురవుతూ అదే బాధలో తేదీ 16-5-2025 శుక్రవారం రోజున ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళినాడని పోలీసులు తెలిపారు. అక్కడి నుండి భార్య అస్తికలు కలిపిన ధర్మపురి గోదావరి తీరానికి వచ్చి తీవ్రమైన బాధతో గోదావరి నది ఒడ్డున ఉన్న పుష్కర ఘాట్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. ఇట్టి విషయంపై ధర్మపురి పోలీసులు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటన చేయగా, తండ్రి ఆచూకీ గురించి పుణ్యక్షేత్రాలను వెతకడానికి వెళ్ళిన రాయిశెట్టి సాయిలు కుమారుడైన రాయిశెట్టి బిక్షపతి ధర్మపురి పోలీసు వారి ప్రకటన చూసి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని గుర్తుపట్టి అది తన తండ్రి యొక్క మృతదేహం అని నిర్ధారించారు. తన తల్లి చనిపోయిన బాధలోనే తన తండ్రి తీవ్రమైన మనస్థాపానికి గురై ఉరివేసుకున్నాడని రాయిశెట్టి సాయిలు కుమారుడు రాయిశెట్టి బిక్షపతి ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదునివ్వగా కేసు నమోదు చేసుకొని మృతుని శవాన్ని పోస్టుమార్టం అనంతరం అతని కొడుక్కు అప్పగించడం జరిగిందని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ముత్తారంలో వృద్ధురాలి మెడలోని పుస్తెలతాడు చోరీ

**ముత్తారం.మే.17.:** ముత్తారం మండలంలోని కాసర్లగడ్డలో వృద్ధురాలి మెడలోని పుస్తెలతాడును గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మండలంలోని కాసర్లగడ్డలో నివాసం ఉంటున్న పింగిలి ప్రమీల అనే వృద్ధురాలు తన ఇంట్లో ఉండగా శనివారం రాత్రి 8.20 సమయంలో గుర్తు తెలియని వ్యక్తి పిలువగా వచ్చి తలుపు తీసే క్రమంలో తన మెడలో ఉన్న రెండు తులాల పుస్తెలతాడును తెంపుకొని పారిపోయాడు.మెడ నుండి తాడుని బలంగా లాగడంతో ప్రమీల మెడకు గాయాలయ్యాయి.వెంటనే పోలీసులు ప్రమీల ఇంటికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?



మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలొవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

## రోజుకు 2.4 లక్షల బొగ్గు రవాణా చేయాలి

**- సింగరేణి జీఎం లకు సిఎండి ఆదేశాలు**



**యైటింక్లయిన్ కాలని. :** వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయాలని సింగరేణి ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ జనరల్ మేనేజర్లకు ఆదేశించారు. శనివారం కొత్తగూడెం నుండి అన్ని ఏరియాల జీఎం లతో, డైరెక్టర్ల తో జరిపిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల, ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్నీ మోటారు పంపులను సమకూర్చు కోవాలని సూచించారు. గనుల వారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ (పా) కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభాని, డైరెక్టర్ సిపిపి మనోహర్, జి.ఎం మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో ప్రతిభావంతులకు విమాన ప్రయాణం

**- విద్యార్థులకు ఉచితంగా విమాన ప్రయాణం**

**- విమాన ప్రయాణానికి బయల్దేరిన ఆ ఇద్దరు విద్యార్థినులు..**


**- మాట నిలబెట్టుకున్న ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్**



**రామగిరి, మే 17:-** రామగిరి మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను విమానంలో తీసుకెళ్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్.బేగంపేట గ్రామానికి చెందిన విద్యార్థినులు పాగాల రసిత (558)శ్రీమంతుల లోహిత(557) లను సాధించిన విద్యార్థులను విమాన ప్రయాణం ద్వారా వైజాగ్ ప్రయాణానికి తీసుకెళ్లి వారి కలను నెరవేర్చనున్నాడు. గురువు అంటే దైవంతో సమానం అంటారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు నిరంతరం కృషి చేస్తారు. అయితే నేటి కాలంలో కొందరు గురువులు తమ వృత్తిని ఒక ఉద్యోగంలా భావిస్తుంటే.. మరికొందరు విద్యార్థులే తమ ప్రపంచంగా భావించి వారి భవిష్యత్తు కోసం పాటుపడుతున్నారు. ఇలాంటి బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్. ఈ ఘటన విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయులు అంకితభావాన్ని, వాగ్దానాన్ని నిలబెట్టుకునే గొప్పతనాన్ని తెలియజేస్తుంది. అలాగే నిజాయితీ, దయ, ప్రేమ కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలను ఎంతగానో ప్రభావితం చేస్తారని తెలియజేస్తుంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు విమాన ప్రయాణ అవకాశాన్ని కల్పిస్తానని జనవరి 26 2025న విమాన ప్రయాణం ద్వారా వైజాగ్ ప్రయాణానికి తీసుకెళ్తన్నాని ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్ వేదికపై ప్రకటించారు. తను విద్యార్థుల పట్ల చూపిన అంకితభావం, వారి పట్ల అయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. ఈ రోజుల్లో మాట ఇచ్చి దానిని మర్చిపోయే వారే ఎక్కువగా ఉన్నారు. దానిని నిలబెట్టుకొని తమపై నమ్మకాన్ని నిలబెట్టుకునే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. కానీ ఇక్కడ ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్ విద్యార్థులకు ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నెరవేర్చనున్నాడు. తను పనిచేసిన పాఠశాల విద్యార్థులను ఏకంగా విమానం ఎక్కించి వాళ్ల కలను నిజం చేయనున్నారు.

## దేవాదాయ శాఖ అధికారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదుకు చీఫ్ సెక్రటరీకి, డీజీపీకి కమిషన్ చైర్మన్ సిఫార్సు

**- పెద్దపల్లి, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ల పై బొంకూరి మధు ఫిర్యాదు**



BAKKI VENKATAIAH, B.A. B.Ed.,
Chairman
STATE COMMISSION FOR SCHEDULED CASTES AND SCHEDULED TRIBES (TSSCSTC)
GOVERNMENT OF TELANGANA
Email : telanganascstcommission@gmail.com

3rd Floor, Parishrama Bha[van], Basheerbagh, Hyderabad - 500...
Ph : 040-23236182, 83, ...
Fax : 040-2323...
Cell : 984999...

D.O.Lr. No. 228/TS/SC/ST/Commission/2025,Dt.17-05-2025.

Dear Sir,

Sub:- Telangana State Commission for SCs/STs Hyd. - Request to consider the plea of Sri Bitla Venkateshwarlu,Bonkuri Madhu and P. Shankar -Reg.

Ref:- 1.Representaton of Sri BitlaVenkateshwarlu,Bonkuri Madhu and P. Shankar, Dt. 17.05.2025. -Reg.

*********

Please find enclosed herewith the reference cited,which is self explanatory.

In the reference cited, the Petitioners have submitted that during Saraswathi Pushkaralu at Kaleshwaram which was launched by the State Government of Telangana an incident occurred on protocol issue for the Hon'ble M.P. Peddapally (SC) leading to discrimination.

Further submitted that Sri Gaddam VamshiKrishna, Member of Parliament Peddapally (SC) , was discriminated by not inviting him for the said programme and for not extending the protocol by the District Collector Rajannasircilla, Commissioner Endowments, and the Executive Officer Kaleshwaram,which clearly shows the discrimination against the Hon'ble M.P., a Public representative,belongs to S.C.Community and so to entire Scheduled Castes and Scheduled Tribe Communities.

Therefore,I shall be thankful if you could kindly get the matter be enquired and take necessary action against the above said officials for not extending the protocol which leads to insult and discrimination to the Hon'ble Member of Parliament (SC) immediately and ensure no repeatation of such instances henceforth.

With kind regards,

Yours sincerely,
(BAKKI VENKATAIAH)

To:
Sri K. Ramakrishna Rao, I.A.S.,Garu,
Chief Secretary to Government,
Government of Telangana,
Secretariat,
HYDERABAD.
✓Copy to the Commissioner Endowments Hyderabad.
Copy to the Collector & District Magistrate, Jaya Shankar Bhupalapally Dist.

**పెద్దపల్లి ప్రతినిధి :** ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణను కుల వివక్ష కారణంగా ఈనెల 15న ప్రారంభమైన సరస్వతి పుష్కరాలలో ఫ్లెక్సీల పై ఫోటో పెట్టలేదంటూ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ కమిటీ సభ్యులు బొంకూరి మధు, తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేశారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ కు, ఇచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణం స్పందించారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన, సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తుంటే, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న పుష్కరాలకు తలను ఆహ్వానించకపోగా, సభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కాలేశ్వరం లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటో పెట్టలేదు,, గడ్డం వంశీకృష్ణను కుల వివక్ష కారణంగానే దేవాదాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ ఫ్లెక్సీ పై ఫోటో పెట్టలేదని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు మరో ఇద్దరు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు, తక్షణమే స్పందించిన చైర్మన్, బక్కి వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ లు,, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు జరిగిన అవమానంపై పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి, దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు , తెలంగాణ రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు.ఎంపీ గడ్డం వంశీకృష్ణను కుల వ్యవస్థ అవమానించిన దేవాదాయశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని బొంకూరి మధు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపల్లి జిల్లా పర్యటన సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను ఆహ్వానించకపోవడం, శిలాఫలకాలపై పేరు లేకపోవడం పట్ల పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ అవలంబిస్తున్న కుల వివక్ష పై కూడా ఎస్సీ ఎస్టీ కమిషన్ కు, ఫిర్యాదు చేశారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన మెడికల్ కాలేజీ నిర్మాణ సమయంలో కూడా అక్కడి జిల్లా కలెక్టర్ ఎంపీ గడ్డ వంశీకృష్ణ ను ఆహ్వానించకపోవడం శిలాఫలకాలపై పేర్లు లేకపోవడం పట్ల కూడా కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. సరస్వతీ పుష్కరాల విషయంలో జరిగిన అవమాన విషయం విషయంలో కూడా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్పై కూడా తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

# ముంబయిలో ఇకపై టికెట్లు ఎవరిని అడగాలో తెలుసు'


## మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్






ప్రతిష్ఠాత్మక వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్?కు టీమ్ఇండియా స్టార్ రోహిత్ శర్మ పేరు పెట్టడంపై తోటి క్రికెటర్లు, మాజీలు అతడికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోహిత్?కు అభినందనలు తెలిపాడు. రోహిత్ క్రికెట్?లో సాధించిన విజయాలకు సరైన గుర్తింపు లభించిందని అన్నాడు. అలాగే ఇప్పట్నుంచి టికెట్లు ఎవరిని అడగాలో తనకు తెలుసు అంటూ సరదాగా పేర్కొన్నాడు.'హేయ్ రోహిత్ వాంఖడే స్టేడియంలోని ఈ స్టాండ్స్?కు ఎన్నో సిక్స్‌లు పంపించావు. అందుకే స్టేడియంలో ఈ రోజు నీ పేరిట ఒక స్టాండ్ వచ్చింది. ప్రపంచంలో అత్యుత్తమ స్టేడియాల్లో వాంఖడే ఒకటి. ముంబయి జట్టు, టీమ్ఇండియాకు నువ్వు అందించిన సేవలకు ఇది నీకు దక్కిన రివార్డ్. ఈ గౌరవానికి నువ్వు పూర్తి అర్హుడివి. ఇదే గ్రౌండ్?లో మళ్లీ మళ్లీ ఆడాలని నువ్వు కోరుకుంటావు. నీకు, నీ కుటుంబ సభ్యులకు ఇవి అద్భుతమైన క్షణాలు. ఈ రోహిత్ శర్మ స్టాండ్?లోకి నువ్వు మరెన్నో సిక్స్‌లు పంపించాలని కోరుకుంటున్నా' అని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఇక చివర్లో ముంబయిలో తనకు ఎప్పుడైనా టికెట్లు కావాల్సి వస్తే ఎవరిని అడగాలో నాకు తెలుసంటూ అంటూ ద్రవిడ్ ఫన్నీగా అన్నాడు. ఈ వీడియోను ముంబయి ఇండియన్స్ తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్?లో షేర్ చేసింది. కాగా, శుక్రవారం వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్?కు అధికారికంగా రోహిత్ శర్మ పేరు పెట్టారు. ముంబయి క్రికెట్ అసోసియేషన్ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని గ్రాండ్?గా నిర్వహించింది. ఈ ఈవెంట్?కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, రోహిత్ తల్లిదండ్రులు గురునాథ్‌శర్మ, పూర్ణిమ హాజరయ్యారు. సీఎం ఫడణవీస్‌తో కలిసి రోహిత్ తల్లిదండ్రులు ఈ స్టాండ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోహిత్ తల్లిదండ్రులు, భార్య రితిక ఎమోషన్ అయ్యారు.మరోవైపు, తన పేరుతో ఓ స్టాండ్ ఉన్న స్టేడియంలో మ్యాచ్‌లు ఆడబోతుండడం ప్రత్యేక అనుభూతి అని రోహిత్ అన్నాడు. క్రికెట్ స్టేడియంలో తన పేరిట ఓ స్టాండ్ పెడతారని కలలో కూడా ఊహించలేదని రోహిత్ పేర్కొన్నాడు.

# స్పోర్ట్స్



## అందరి దృష్టి కోహ్లీపైనే..

ఐపీఎల్? శనివారం పునః ప్రారంభంకానుంది. చిన్నస్వామి వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ జరగనుంది. అయితే టెస్టు ఫార్మాట్?కు గుడ్?బై చెప్పిన తర్వాత విరాట్ కోహ్లీ తొలిసారి బరిలో దిగనుండడం వల్ల అందరి దృష్టి అతడిపైనే నెలకొంది. దీంతో విరాట్?ను అభినందించేందుకు అభిమానులు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.సాధారణంగా ఐపీఎల్ అంటే స్టేడియం అంతా రంగురంగుల జెర్సీలతో నిండిపోతుంది. కానీ, చిన్నస్వామిలో శనివారం రాత్రి కాస్త డిఫరెంట్ వాతావరణం కనిపించే ఛాన్స్ ఉంది. విరాట్ టెస్టులకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో ఆర్సీబీ అభిమానులంతా టెస్టు జెర్సీ (తెల్లని జెర్సీ)లతో కింగ్?కు ఘనంగా స్వాగతం పలకాలని ప్లాన్? చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు తగ్గట్లుగానే స్టేడియం బయట కూడా విరాట్ టెస్టు జర్సీలనే అమ్ముతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ ఐపీల్ సీజన్?లో విరాట్ నిలకడగా రాణిస్తున్నాడు. ఇప్పటికే 11మ్యాచ్?లలో 68.13 యావరేజ్?తో 505 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత ఐపీఎల్ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన లిస్ట్?లో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్?లో ఇప్పటివరకు ఏ ఇతర బ్యాటర్? కూడా ఐపీఎల్?లో ఇన్నిసార్లు ఈ ఫీట్ సాధించలేదు. ఈ లిస్ట్?లో వార్నర్ (7), కేఎల్ రాహుల్ (6), ధావన్ (5) వరుసగా ఉన్నారు. ఈ సీజన్?లో ఆర్సీబీ నిలకడగా రాణిస్తుంది. ప్రస్తుతం ఆడిన 11 మ్యాచ్?ల్లో 8 విజయాలతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. లీగ్?లో మరో మూడు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. ఇందులో ఒక్కటి నెగ్గినా ప్లేఆఫ్స్?కు ఈజీగా వెళ్లిపోతుంది. 17ఏళ్లలో ఒక్కసారి కూడా టైటిల్ గెలవని ఆర్సీబీ , ఈసారి పక్కా ఛాంపియన్?గా నిలవడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రతిభ ఉన్నవాళ్లకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది

2025 ఐపీఎల్ పునః ప్రారంభానికి అంతా సిద్ధమైంది. శనివారం చిన్నస్వామి వేదికగా కోల్?కతా నైట్?రైడర్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. అయితే మిగిలిన టోర్నమెంట్? కోసం ఫారిన్ ప్లేయర్లు ఎవరెవరు అందుబాటులో ఉండనున్నారో అనే దానిపై ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. ఇప్పటికే పలువురు భారత్?లో ల్యాండ్ అవ్వగా, మరికొందరు ట్రావెలింగ్?లో ఉన్నారు. ఇంకొందరు రావడం లేదని తేల్చి చెప్పేశారు. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్ట్? వైరల్?గా మారింది.మిగిలిన టోర్నీకి ఫారిన్ ప్లేయర్లు లేకపోతే ఎలా? అంటూ కొందరు సోషల్ మీడియాలో పోస్ట్?లు పెడుతున్నారు. ఓవర్సీస్ ప్లేయర్లు ఉంటే మజా వస్తుందని కామెంట్ చేస్తున్నారు. అయితే అటువంటి పోస్ట్?లకు పంజాబ్ కింగ్స్ అదిరే రిప్లై ఇస్తూ ఓ వీడియో పోస్ట్ చేసింది. 'ప్రతిభ ఉన్నవాళ్లకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది' అని క్యాప్షన్ రాసుకొచ్చింది. ఇద్దరు యవకులు ఫారిన్ ప్లేయర్లు రిటర్న్ రావడం గురించి గాబరాగా మాట్లాడుకుంటారు. ఎవరెవరు వస్తున్నారు, ఎవరు రావడం లేదు అంటూ లెక్కలేస్తూ చర్చించుకుంటారు. ఈ క్రమంలోనే కొందరు క్రికెటర్ల పేర్లు తీసుకోని ఫలానా వాళ్లకు రిప్లేస్?మెంట్ ఎవరు? టోర్నీ ముగిసేదాక ఉండేదెవరు? అని అంటుండగా మధ్యలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఎంట్రీ ఇస్తాడు. 'మీరు చెప్పిన ఫారిన్ ప్లేయర్లంతా టాలెంటెడ్ క్రికెటర్లే. కానీ, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్. అర్థమైందా?' అని వాళ్ల కన్?ఫ్యూజన్?కు ఫుల్? స్టాప్ పెడతాడు. అంటే ఫారిన్ ప్లేయర్లు వచ్చినా, రాకపోయినా ఐపీఎల్ టోర్నీ అనేది అస్సలు ఆగదు. వాళ్లపై ఆధారపడి టోర్నీ నిర్వహించడం లేదు అనే ఉద్దేశంలో అయ్యర్ అలా అన్నట్లు అర్థమవుతోంది. ఈ వీడియోను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఓవర్సీస్ ఆటగాళ్లు రాకపోతే, మన కుర్రాళ్లకు అవకాశం దక్కుతుందని కామెంట్ చేస్తున్నారు.కాగా, భారత్- పాకిస్థాన్ మధ్య ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ మే 09న ఐపీఎల్?ను వాయిదా వేసింది. ప్రస్తుతం వాతావరణం సద్దమణిగినందున టోర్నీని మళ్లీ మొదలు పెట్టనుంది. ఈ టోర్నీలో ఇంకా 17 (లీగ్, ప్లేఆఫ్స్ కలిపి) మ్యాచ్?లు నిర్వహించాల్సి ఉంది.

## ఆటగాళ్ల లభ్యతపై పలు ఫ్రాంచైజీల గుండెల్లో రైళ్లు

శనివారం నుంచి ఐపీఎల్ రీ స్టార్ట్ కానుండటంతో టోర్నీలో బరిలోకి దిగే ఆటగాళ్లపై స్పష్టత వస్తోంది. కొన్ని జట్లకు గుడ్ న్యూస్ లు ఎదురుకాగా, మరికొన్ని జట్లు మాత్రం షాక్ తిన్నాయి. ముఖ్యంగా రీ స్టార్ట్ తర్వాత జట్టు కూర్పు విషయంలో ఢిల్లీ క్యాపిటల్స్ తంటాలు పడుతోంది. ఆ జట్టు ప్రీమియర్ పేసర్ మిషెల్ స్టార్క్ సేవలు దూరం కానున్నాయి. తను ఈ సీజన్ లో బాగానే రాణించాడు. 11 మ్యాచ్ లు ఆడి 14 వికెట్లకు కొల్లగొట్టాడు. ఈ సీజన్ లో ఢిల్లీకి మరో మూడు మ్యాచ్ లు మిగిలి ఉండటంతో స్టార్క్ దూరం కావడం ఆ జట్టుకు శాపంగా మారనుంది. అలాగే వైస్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ కూడా అందుబాటులోకి వచ్చే దానిపై స్పష్టత లేదు. అంతర్జాతీయంగా రిటైర్ అయినప్పటికీ, ఈ రీ స్టార్ట్ లో ఆడటం మాత్రం ఇప్పటివరకు సందేహాస్పదంగా ఉంది. అలాగే సౌతాఫ్రికా పేసర్ దోనేవాన్ ఫెరీరా మాత్రం ఈ సీజన్ లో ఆడటం లేదు. ఈ సీజన్ లో ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన ఫెరీరా.. ఆ తర్వాత బరిలోకి దిగలేదు. తాజాగా టోర్నీకి దూరంగా ఉంటున్నట్లు ప్రకటించాడు ఇక ముంబై ఇండియన్స్ మాత్రం ఉత్సాహంగా ఉంది. వన్ డౌన్ బ్యాటర్ విల్ జాక్స్ రీ స్టార్ట్ కు అందుబాటులో ఉంటున్నాడు. ముంబై ఆడబోయే మిగతా రెండు మ్యాచ్ లకు తను అందుబాటులో ఉంటున్నట్లు తాజాగా సోషల్ మీడియాలో ప్రకటించాడు. తను భారత్ కు వస్తున్న విమాన టికెట్లను సైతం ప్రదర్శనకు ఉంచాడు. ఈ సీజన్ లో ముంబై సత్తా చాటడంలో జాక్స్ తన వంతు పాత్ర పోషించాడు. తనకు అప్పగించిన వన్ డౌన్ బ్యాటర్ పాత్రను చక్కగా పోషించాడు. అయితే లీగ్ మ్యాచ్ ల తర్వాత వెస్టిండీస్ తో వన్డే సిరీస్ కు తను స్వదేశం ఇంగ్లాండ్ కు వెళ్లిపోతాడు. దీంతో ప్లే ఆఫ్స్ కు అతని సేవలు అందుబాటులో ఉండవు. గుజరాత్ టైటాన్స్ కూడా ఇదే ఇబ్బంది పడుతోంది. నాకౌట్ కు జట్టు చేరితే జోస్ బట్లర్ సేవలు అందుబాటులో ఉండవు. పంజాబ్ కింగ్స్ జట్టుకు మేటి బ్యాటర్లు అయిన జోష్ ఇంగ్లీస్, ఆల్ రౌండర్ మార్కస్ స్టొయినిస్ కూడా అందుబాటులో ఉంటున్నారు. అయితే ఈనెల 18న జరిగే మ్యాచ్ కు మాత్రం వీరిద్దరూ అందుబాటులో ఉండటం లేదు. ఇక ఈ సీజన్ లో ఇప్పటివరకు టాప్ -4లో వరుసగా గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ఉన్నాయి. ఈ నాలుగు జట్లకు ప్లే ఆఫ్ బెర్త్ సాధించే అవకాశముంది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్, కోల్ కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ కు మాత్రమే చాలా లిమిటెడ్ గా ప్లే ఆఫ్ అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ జట్లు ఒక్క పరాజయం పాలైనా నాకౌట్ అవకాశాలు గల్లంతు అవతాయి. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు ఇప్పటికే నాకౌట్ రేసు నుంచి తప్పుకున్నాయి. సన్ రైజర్స్ కి మూడు మ్యాచ్ లు ఉండగా, రాజస్థాన్, చెన్నై మరో రెండు మ్యాచ్ లు ఆడుతాయి. ఈనెల రెండో వారాలో దాయాది పాకిస్థాన్ తో ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ కి తాత్కాలిక బ్రేక్ పడింది. ఇక శనివారం నుంచి కేకేఆర్, ఆర్సీబీ జట్ల మధ్య జరిగే మ్యాచ్ తో ఐపీఎల్ రీ స్టార్ట్ కానుంది.

## నీరజ్ చోప్రా ఖాతాలో మరో రికార్డ్

### 90 మీటర్ల మార్క్‌ను అధిగమించిన నీరజ్




భారత స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా మరో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. తొలిసారి తన కెరీర్ లోనే 90 మీటర్ల మార్క్ ను అధిగమించాడు. ఖతార్ వేదికగా జరుగుతున్న దోహా డైమండ్ లీగ్ లో ఈ ఘనత సాధించాడు నీరజ్. నీరజ్ కెరీర్‌లో ఇది అత్యుత్తమ త్రో. అంతకుముందు, టోక్యో ఒలింపిక్స్‌లో నీరజ్ చోప్రా బంగారు పతకం గెలుచుకున్నప్పుడు కూడా అతను 90 మీటర్లు త్రో వేయలేకపోయాడు.నీరజ్ కెరీర్‌లో అత్యుత్తమ త్రో 2022 స్టాక్‌హోమ్ డైమండ్ లీగ్‌లో అతను చేసిన 89.94 మీటర్లు. ఐదు రౌండ్లు ముగిసిన తర్వాత కూడా నీరజ్ చోప్రా రెండవ స్థానంలో నిలిచాడు.డైమండ్ లీగ్ దోహా లెగ్‌లో జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ నంబర్ వన్ స్థానంలో నిలిచాడు. ఐదవ ప్రయత్నంలో అతను 91.06 మీటర్లు విసిరాడు.రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ మొదట విసిరాడు. అతను తన మొదటి ప్రయత్నంలోనే 88.44 మీటర్లు విసిరాడు. అతని ప్రత్యర్థి అండర్సన్ పీటర్స్ మొదటి ప్రయత్నంలోనే 85.64 మీటర్లు విసిరగా, జూలియన్ వెబర్ 83.82 మీటర్లు, జూలియస్ యెగో 68.81 మీటర్లు విసిరారు. అదే సమయంలో, మరో భారతీయ జావెలిన్ త్రోయర్ కిషోర్ జెనా మొదటి ప్రయత్నంలోనే 68.07 మీటర్లు విసిరాడు.నీరజ్ చోప్రా జావెలిన్ త్రోలో 90 మీటర్లు విసిరిన ప్రపంచంలో 25వ ఆటగాడిగా.. ఆసియాలో మూడవ ఆటగాడిగా నిలిచాడు. రెండు ఒలింపిక్ పతకాలు గెలుచుకున్న నీరజ్ చోప్రా ప్రస్తుత కోచ్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన జాన్ జెలెంజీ, 90 మీటర్ల కంటే ఎక్కువ విసిరిన జావెలిన్ త్రోయర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. జావెలిన్ త్రోలో 90 మీటర్లు విసిరిన ఇతర ఆసియా అథ్లెట్లు ఒలింపిక్ ఛాంపియన్ అర్షద్ నదీమ్ (92.97) (పాకిస్తాన్) చావో సన్ చెంగ్ (91.36) మాత్రమే. 90 ప్లస్ మీటర్లు విసిరి నీరజ్ రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

## నీరజ్ చోప్రాను అభినందించిన ప్రధాని మోడీ

దోహా డైమండ్ లీగ్‌లో భారత 'గోల్డెన్ బాయ్' నీరజ్ చోప్రా శుక్రవారం తొలిసారిగా జావెలిన్‌ను 90 మీటర్లకు మించి విసిరి చరిత్ర సృష్టించాడు. ఫైనల్‌లో తన మూడో ప్రయత్నంలో జావెలిన్‌ను 90.23 మీటర్లు విసిరి తన వ్యక్తిగత రికార్డును మెరుగుపరుచుకున్నాడ. అంతకు ముందు నీరజ్ చోప్రా జూన్ 30, 2022న స్టాక్‌హోం డైమండ్ లీగ్‌లో 89.94 మీటర్లు విసిరాడు. అయినా నీరజ్ చోప్రా రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. జర్మనీ క్రీడాకారుడు జులియన్ వెబర్ తన చివరి ప్రయత్నంలో 91.06 మీటర్లు విసిరి మొదటి స్థానంలో నిలిచాడు. దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా అద్భుతమైన ప్రదర్శనను కనబరిచినందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆయనను ప్రశంసించారు. నీరజ్ చోప్రాను అభినందిస్తూ ఎక్స్ వేదికగా ఇలా రాసుకొచ్చారు. "గొప్ప విజయం! దోహా డైమండ్ లీగ్ 2025లో 90 మీటర్ల మార్కును అధిగమించిన తన వ్యక్తిగత అత్యుత్తమ త్రోను సాధించినందుకు నీరజ్ చోప్రాకు అభినందనలు. ఇది అతని అవిశ్రాంత అంకితభావం, క్రమశిక్షణ, అభిరుచి ఫలితం. నీరజ్ ప్రదర్శనతో భారత్ గర్విస్తోంది. " అని ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు.

# టాప్-2 స్థానాల కోసం పెరిగిన పోటీ



రెండు జట్లు టాప్–2 స్థానం కోసం స్ట్రాంగ్ కంటెండర్లుగా

భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల కారణంగా వారంపాటు నిలిచిపోయిన ఐపీఎల్ 2025 తిరిగి ప్రారంభం కానుంది. శనివారం రాత్రి బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%), కోల్‌కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%) మధ్య జరిగే మ్యాచ్‌తో ఐపీఎల్ సీజన్ రీస్టార్ట్ అవుతుంది. లీగ్ దశలో మరో 13 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి, ప్లేఆఫ్ పోటీ రసవత్తరంగా మారింది. ఇప్పటివరకూ సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) జట్లు ఇంటిదారి పట్టాయి. ఏడు జట్లు ఇంకా ప్లే ఆఫ్ రేసులో ఉన్నాయి. ఈ దశలో ఒక్క మ్యాచ్ ఓటమి కూడా ప్లే ఆఫ్ అవకాశాలను దెబ్బతీయవచ్చు. ప్లేఆఫ్ స్థానం కన్ఫామ్ అవుతుందనుకున్న జట్లు ఇప్పుడు టాప్-2 స్థానాల కోసం ప్రయత్నిస్తున్నాయి. ప్లే ఆఫ్స్ చేరిన జట్లలో తొలి 2 స్థానాల్లో నిలిచిన జట్లకు ఓ మ్యాచ్ ఓడినా, మరో అవకాశం లభిస్తుంది. దాంతో ఫైనల్‌కు చేరుకోవడానికి రెండు అవకాశాలను అందిస్తుంది. గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం 11 మ్యాచ్‌లలో 8 విజయాలు సాధించి 16 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ప్లేఆఫ్ బెర్త్ కన్ఫామ్ చేసుకోవడానికి ఒక విజయం దూరంలో ఉంది. ఆర్సీబీ కూడా 16 పాయింట్లతో ఉంది, ఉన్నాయి.శ్రేయస్ అయ్యర్ సారథ్యం వహిస్తున్న పంజాబ్ కింగ్స్ 11 మ్యాచ్‌లలో 7 విజయాలు ఓ మ్యాచ్ రద్దుతో 15 పాయింట్లతో మూడవ స్థానంలో ఉంది. టాప్-2లోకి రావడానికి పంజాబ్ మిగిలిన మ్యాచ్‌లన్నీ గెలవాలి. లేకపోతే గుజరాత్ లేదా ఆర్సీబీ ఓ మ్యాచ్ ఓడిపోవాలి. 4వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలవాలి. ఢిల్లీ క్యాపిటల్స్ కూడా రేసులో ఉంది. కానీ వారు టాప్-2లోకి రావడానికి మిగిలిన 3 మ్యాచ్‌లను గెలవాలి. మెరుగైన రన్ రేట్ సాధించక తప్పదు. ఈ సీజన్‌లో కోల్‌కతా ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడి, 5 గెలిచింది, 6 ఓడింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. కేకేఆర్ ఖాతాలో ప్రస్తుతం 13 పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశ మ్యాచ్‌లు నేడు ఆర్సీబీతో, మే 25న ఎస్ఆర్‌హెచ్‌తో మ్యాచ్ మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్ నెగ్గితే కేకేఆర్ 15 పాయింట్లకు చేరి ప్లే ఆఫ్ రేసులో ఇంకా ఉంటుంది. ఒకవేళ మ్యాచ్ ఓడినా, వర్షం పడి రద్దయినా కేకేఆర్ ఇంటిదారి పట్టనుంది.

# విశ్వజి



# గుండె జబ్బులు ఉన్నవారికి నడక నిజంగా మంచిదేనా?

## వైద్యులు ఏం చెబుతున్నారంటే?

గుండె.. మన శరీరానికి ఇంజిన్‌లాంటిది. అది నిరంతరం పనిచేస్తూ ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. కానీ నేటి జీవనశైలిలో గుండె జబ్బులు సర్వసాధారణ మైపోయాయి. ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి వంటి కారణాల వల్ల గుండె ఆరోగ్యం క్షీణిస్తోంది. అయితే గుండె జబ్బులు ఉన్నవారు వ్యాయామం చేయాలంటే భయపడాల్సిన అవసరం లేదు. సరైన వ్యాయామం గుండెకు మేలు చేస్తుంది. వాటిలో నడక చాలా ఉత్తమమైనది. గుండె రోగులకు నడక నిజంగా మంచిదేనా? గుండె జబ్బులు ఉన్నవారికి నడక ఒక అద్భుతమైన వ్యాయామం. ఇది సులభంగా చేయగలిగేది, ఖర్చు లేనిది, అంతేకాకుండా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడుతుంది. నడక గుండె కండరాలను బలోపేతం చేస్తుంది, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, రక్తపోటును తగ్గిస్తుంది, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఇంకా చెప్పాలంటే, నడక ఒక మాయాజాలంలా పనిచేస్తుంది. నడకతో గుండెకు కలిగే ప్రయోజనాలు: నడవడం వల్ల గుండె కండరాలు మరింత బలంగా తయారవుతాయి. బలమైన గుండె మరింత సమర్థవంతంగా రక్తాన్ని పంప్ చేయగలదు, దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలకు సరిపడా రక్తం అందుతుంది. నడక రక్తనాళాలను విస్తరింపజేస్తుంది, తద్వారా రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుంది. మంచి రక్త ప్రసరణ గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ప్రధాన కారణం. నడక రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. రెగ్యులర్‌గా నడిస్తే రక్తపోటు అదుపులో ఉంటుంది. నడక శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అధిక బరువు గుండెపై అదనపు భారం వేస్తుంది. నడక కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది, తద్వారా బరువును నియంత్రించవచ్చు. ఆరోగ్యకరమైన బరువు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒత్తిడి గుండె జబ్బులకు మరొక కారణం. నడక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. వ్యాయామం చేయడం వల్ల ఎండార్ఫిన్‌లు విడుదల అవుతాయి, ఇవి సహజ సిద్ధమైన నొప్పి నివారణలు మరియు మూడ్ బూస్టర్‌లుగా పనిచేస్తాయి. మధుమేహం ఉన్నవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువ. నడక రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె రోగులు నడకను ఎలా ప్రారంభించాలి? గుండె జబ్బులు ఉన్నవారు నడక ప్రారంభించే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నడక ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. వారు మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, మీకు ఎంత నడక సురక్షితమో సూచిస్తారు. మొదటి రోజునే ఎక్కువ దూరం నడవకండి. నెమ్మదిగా ప్రారంభించి, క్రమంగా నడక సమయాన్ని, దూరాన్ని పెంచండి. తర్వాత కొంచెం వేగం పెంచండి. మీ శరీరం అలసిపోకుండా చూసుకోండి. వారంలో చాలా రోజులు, కనీసం 30 నిమిషాలు నడవడానికి ప్రయత్నించండి.

# ఎనర్జీ డ్రింక్స్‌తో కిడ్నీలు దెబ్బతింటాయా?



## పరిశోధనలు ఏం చెబుతున్నాయి?

నేటి ఉరుకులపరుగుల జీవితంతో తక్షణ శక్తి కోసం చాలా మంది ఎనర్జీ డ్రింక్స్ తాగుతున్నారు. ఇవి అలసటను తరిమికొట్టి, వెంటనే ఉత్తేజాన్ని ఇస్తాయి. ముఖ్యంగా యువతరం వీటిని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. జిమ్‌కి వెళ్లేవారు, ఆటలు ఆడేవారు, ఎక్కువసేపు మేల్కొని పనిచేసేవారు వీటిని విరివిగా సేవిస్తున్నారు. అయితే, ఈ పానీయాలు మీ మూత్రపిండాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో మీకు తెలుసా? ఇటీవల జరిపిన కొన్ని పరిశోధనలో ఈ ఎనర్జీ డ్రింక్స్ మూత్రపిండాలను దెబ్బతీస్తున్నాయన్న విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మూత్రపిండాల ప్రాముఖ్యత మన శరీరంలో మూత్రపిండాలు చాలా ముఖ్యమైన పనులు చేస్తాయి. రక్తాన్ని శు భ్రపరచడం, వ్యర్థ పదార్థాలను తొలగించడం, శరీరంలో నీటి సమతుల్యతను కాపాడటం, రక్తపోటును నియంత్రించడం వంటి కీలకమైన విధులు నిర్వర్తిస్తాయి. ఇవి సరిగ్గా పనిచేయకపోతే, మన ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. ఎనర్జీ డ్రింక్స్‌లో ఏముంటాయి? ఎనర్జీ డ్రింక్స్‌లో ప్రధానంగా కెఫిన్, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు, విటమిన్లు, మూలికా సారం వంటి పదార్థాలు ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని ఇవ్వడానికి, అలసటను తగ్గించడానికి సహాయపడతాయి. కానీ, వీటిలో కొన్ని పదార్థాలు మూత్రపిండాలకు హాని కలిగించే అవకాశం ఉంది. ఎనర్జీ డ్రింక్స్ మూత్రపిండాలను ఎలా దెబ్బతీస్తాయి? డీహైడ్రేషన్ (నిర్జలీకరణం): ఎనర్జీ డ్రింక్స్‌లో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది. కెఫిన్ ఒక డైయూరేటిక్ . ఇది మూత్రవిసర్జనను పెంచే పదార్థం. ఇది శరీరం నుండి ఎక్కువ నీటిని బయటకు పంపడానికి కారణమవుతుంది. తగినంత నీరు తాగకుండా ఎనర్జీ డ్రింక్స్ ఎక్కువగా తాగితే, డీహైడ్రేషన్ వస్తుంది. డీహైడ్రేషన్ మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది, వాటి పనితీరును దెబ్బతీస్తుంది. రక్తపోటు పెరుగుదల: ఎనర్జీ డ్రింక్స్‌లోని కెఫిన్ రక్తపోటును పెంచుతుంది. అధిక రక్తపోటు మూత్రపిండాల రక్తనాళాలను దెబ్బతీస్తుంది. ఇది దీర్ఘకాలంలో మూత్రపిండాల వ్యాధికి దారితీస్తుంది. %ూశీషవతీవం దీ౦% చక్కెర స్థాయిలు: చాలా ఎనర్జీ డ్రింక్స్‌లో చక్కెర అధికంగా ఉంటుంది. అధిక చక్కెర స్థాయిలు మధుమేహానికి కారణమవుతాయి. మధుమేహం మూత్రపిండాలను దెబ్బతీసే ప్రధాన కారణాలలో ఒకటి. మూత్రపిండాల్లో రాళ్లు: కొన్ని ఎనర్జీ డ్రింక్స్‌లో ఫాస్పారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మూత్రంలో కాల్షియం స్థాయిలను పెంచుతుంది, దీనివల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది. అంతే కాకుండా ఈ ఎనర్జీ డ్రింక్స్‌లో ఉండే కొన్ని మూలికా సారం, కృత్రిమ స్వీటెనర్లు కూడా మూత్రపిండాలపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. వీటిపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. పరిశోధన ఏం చెబుతోంది? కొన్ని అధ్యయనాలు ఎనర్జీ డ్రింక్స్ ఎక్కువగా తాగేవారిలో మూత్రపిండాల సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువని సూచిస్తున్నాయి. అధికంగా ఎనర్జీ డ్రింక్స్ తాగడం వల్ల అక్యూట్ కిడ్నీ ఇంజురీ వచ్చే కేసులు కూడా నమోదయ్యాయి. ఇది మూత్రపిండాలు ఒక్కసారిగా పనిచేయడం ఆపేసే పరిస్థితి కూడా ఉంది. అయితే, అన్ని అధ్యయనాలు ఎనర్జీ డ్రింక్స్ నేరుగా మూత్రపిండాలను దెబ్బతీస్తాయని చెప్పడం లేదు. ఇంకా ఎక్కువ పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది. ఎవరికి ఎక్కువ ప్రమాదం? ఇప్పటికే మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ఎనర్జీ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. డీహైడ్రేషన్ సమస్య ఉన్నవారు, రక్తపోటు సమస్యలు ఉన్నవారు కూడా జాగ్రత్తగా ఉండాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పిల్లలు ఎనర్జీ డ్రింక్స్ తాగకపోవడం మంచిది. మరి ఏం చేయాలి? ఎనర్జీ డ్రింక్స్ తాగడం పూర్తిగా మానేయడం ఉత్తమం. ఒకవేళ తాగాలనుకుంటే, చాలా తక్కువ మోతాదులో, అప్పుడప్పుడు మాత్రమే తాగాలి. ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోండి. నీరు, పండ్ల రసాలు, కొబ్బరి నీరు, గ్రీన్ టీ వంటివి తాగవచ్చు. వ్యాయామం చేసే ముందు, తర్వాత నీరు ఎక్కువగా తాగండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి, తగినంత నిద్రపోండి. %ూశ్రీ౦శీ =ము౦% మెషిన్ కాఫీ తాగితే ఆరోగ్యానికి ముప్పు ఉందా.. పరిశోధకులు ఏం చెబుతున్నాయి? ఎనర్జీ డ్రింక్స్ తక్షణ శక్తిని ఇస్తాయి కానీ, వాటిలో ఉండే పదార్థాలు మూత్రపిండాలకు హాని కలిగించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎక్కువగా తాగితే, లేదా ఇప్పటికే మూత్రపిండాల సమస్యలు ఉంటే ప్రమాదం ఎక్కువ. కాబట్టి, ఎనర్జీ డ్రింక్స్ విషయంలో జాగ్రత్తగా ఉండటం, వాటికి బదులుగా ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవడం మంచిది.

# అందానికి అందం.. ఆరోగ్యానికి ఆరోగ్యం..

## వంటగదిలోనే దివ్యౌషధం!

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో కాలుష్యం, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల మన చర్మం తన సహజమైన మెరుపును కోల్పోవడం సాధారణమైపోయింది. ముఖ్యంగా ఎండా కాలంలో సూర్యకిరణాల తాపం, దుమ్ము, ధూళి చర్మాన్ని నిర్జీవంగా మార్చేస్తాయి. మొటిమలు, మచ్చలు వంటి సమస్యలు మరింత కలవరపెడతాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఖరీదైన బ్యూటీ ఉత్పత్తులను వాడటం కంటే, మన ఇంటి చికెన్‌లో లభించే అల్లం ఒక అద్భుతమైన సహజ పరిష్కారంగా ఉపయోగపడుతుంది. అల్లంలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా దాని సహజమైన కాంతిని తిరిగి తీసుకురావడంలో సహాయపడతాయి. మరి, అల్లంను ఉపయోగించి మీ చర్మాన్ని ఎలా మృదువుగా, సహజంగా మెరిసేలా చేసుకోవచ్చో చూద్దాం. సహజమైన మెరుపు కోసం దివ్య ఔషధం ప్రతిరోజూ మనం ఎదుర్కొనే దుమ్ము, ధూళి, సూర్యుని హానికరమైన అతినీలలోహిత కిరణాలు చర్మ కణాలను దెబ్బతీస్తాయి. ఫలితంగా చర్మం తన సహజమైన కాంతిని కోల్పోతుంది. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఈ దెబ్బతిన్న కణాలను పునరుద్ధరించడానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఇది చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. మంచి రక్త ప్రసరణ చర్మానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. తద్వారా చర్మం లోపలి నుండి ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది. మొటిమలు, మచ్చలకు చెక్ ! జిడ్డుగల చర్మం ఉన్నవారు తరచుగా మొటిమల సమస్యతో బాధపడుతుంటారు. అల్లం ఈ సమస్యకు ఒక అద్భుతమైన పరిష్కారం. ఇందులోనే యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్‌పై ఉండే హానికరమైన బ్యాక్టీరియాను మాయం చేస్తాయి. ఇది మొటిమల ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా అల్లం చర్మంపై ఉండే మచ్చలను క్రమంగా తగ్గిస్తుంది, చర్మపు రంగును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. వృద్ధాప్య ఛాయలు మాయం! వయసు పెరిగే కొద్దీ చర్మం తన స్థితిస్థాపకతను కోల్పోవడం సహజం. దీనివల్ల ముడతలు, సన్నని గీతలు వంటి వృద్ధాప్య ఛాయలు ముఖంపై కనిపిస్తాయి. అల్లంలో ఉండే సహజ సమ్మేళనాలు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి. కొల్లాజెన్ చర్మాన్ని దృఢంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి అల్లంను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా ఉంచుతుంది, ముడతలు తక్కువగా కనిపిస్తాయి. సన్ ట్యాన్ నుండి రక్షణ వేసవి కాలంలో సూర్యుని తీవ్రమైన కిరణాలు చర్మానికి హాని కలిగిస్తాయి. దీంతో చర్మం కమిలిపోవడం (సన్ ట్యాన్), మంట వంటి సమస్యలు వస్తాయి. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . సన్‌బర్న్ సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఇది చర్మంలో తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది, తద్వారా చర్మం మృదువుగా ఉంటుంది. %ూశ్రీ౦శీ =ము౦% గుండె జబ్బులు ఉన్నవారికి నడక నిజంగా మంచిదేనా? వైద్యులు ఏం చెబుతున్నారంటే? అల్లంను ఎలా ఉపయోగించాలి? ఒక టీస్పూన్ అల్లం రసంలో అర టీస్పూన్ తేనె కలిపి ముఖానికి పట్టించి 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఇది చర్మానికి తక్షణ కాంతినిస్తుంది. అంతే కాకుండా అల్లం రసం , కలబంద గుజ్జును బాగా కలిపి ముఖానికి రాయాలి. ఇది చర్మాన్ని లోతుగా తేమ చేస్తుంది. మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. మరో వైపు ప్రతిరోజూ ఒక కప్పు అల్లం టీ తాగడం వల్ల శరీరం నుండి విష పదార్థాలు తొలగిపోతాయి, ఇది చర్మాన్ని లోపలి నుండి శుభ్రంగా ,



ఆరోగ్యంగా ఉంచుతుంది. కొద్దిగా అల్లం పొడిని తేనె , చక్కెరతో కలిపి చర్మానికి సున్నితంగా రుద్దడం వల్ల చర్మంపై పేరుకుపోయిన మృతకణాలు తొలగిపోతాయి . చర్మం తాజాగా కనిపిస్తుంది.

# మార్కెట్


## వరుస లాభాలకు బ్రేక్..

### భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ 78,167.87 గరిష్ఠానికి చేరుకుంది. ప్రారంభంలోనే 150.68 పాయింట్లు లాభపడింది. ఆ తర్వాత సెన్సెక్స్ అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. దాంతో ఒక దశలో 822.97 పాయింట్లు పతనమైంది. ఇంట్రాడేలో 78,167.87 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 77,194.22 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 728.69 పాయింట్లు తగ్గి.. 77,288.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 181.80 పాయింట్లు పతనమై.. 23,486.85కి చేరింది. నిఫ్టీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్, ఎంఅండ్‌ఎం, టైటాన్ కంపెనీ, బ్రిటానియా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, బీపీసీఎల్, యాక్సిస్ బ్యాంక్, అపోలో హాస్పిటల్, ఇన్ఫోసిస్, విప్రో నష్టపోయాయి. యూఎస్ వాణిజ్య విధానంపై అనిశ్చిత మధ్య పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కొన్ని దేశాలకు టారిఫ్ నుంచి మినహాయింపులు ఉంటాయని ప్రకటించారు. అయితే, ఈ విషయంలో స్పష్టత కొరవడింది. ఈ అస్పష్టత కారణంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అస్థిరపరించింది. గతవారంలో దలాల్ స్ట్రీట్‌లో ర్యాలీ కొనసాగింది.

# పసిడి ధర మళ్లీ పెరిగింది..! హైదరాబాద్‌లో తులం ఎంతంటే..?

బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. రికార్డు స్థాయికి ధరలు చేరగా.. ఇటీవల వరుసగా నాలుగు రోజులు తగ్గుతూ వచ్చి ఊరటనిచ్చాయి. తాజాగా బుధవారం మార్కెట్‌లో ధర మళ్లీ పెరిగింది. రూ.235 పెరిగి తులం ధర రూ.రూ.90,685కి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం ప్యూరిటీ బంగారం 10 గ్రాములకు రూ.235 పెరిగి రూ.90,235కి చేరింది. ఇటీవలి నష్టాల తర్వాత రిటైలర్లు తాజాగా కొనుగోలు చేయడంతో పసిడి ధరలు పెరిగినట్లుగా వ్యాపారులు పేర్కొంటున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో బలమైన ట్రెండ్ కారణంగా సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. ఇక వెండి ధర రూ.1,500 పెరిగి కిలోకు రూ.1,01,500కి చేరింది. మరో వైపు ప్రపంచ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ 0.16 శాతం పెరిగి ఔన్సుకు 3,024.96 డాలర్లకు చేరింది. పెట్టుబడిదారుల డిమాండ్, సురక్షితమైన పెట్టుబడి గోల్డ్‌కి డిమాండ్, ఈటీఎఫ్‌ల నుంచి బలమైన ఇన్‌ఫ్లో కారణంగా



బుధవారం బంగారం స్వల్పంగా పెరిగింది. ఇక ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై కొత్త వాణిజ్య విధానాన్ని ప్రకటించనున్నారు. యూఎస్ సుంకాల నిర్ణయంపై అనిశ్చితి కారణంగా బంగారానికి మద్దతు లభిస్తుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ (కమోడిటీస్) విశ్లేషకులు సౌమిల్ గాంధీ తెలిపారు. %ూఖూ% సెక్యూరిటీస్, కమోడిటీ అండ్ కరెన్సీ, రీసెర్చ్ అనలిస్ట్-వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ ఈ వారం చివరలో విడుదలకానున్న యూఎస్ జీడీపీ, కోర్ పర్సనల్ కన్స్యూమ్ ఎక్స్‌పెన్షన్ (%ూజజు%) ప్రైస్ ఇండెక్స్‌తో సహా కీలకమైన స్థూల ఆర్థిక డేటా కోసం మార్కెట్‌కు చెందిన వారంతా ఎదురు చూస్తున్నారన్నారు. రష్యా-ఉక్రెయిన్ పరిణామాలు సైతం విస్తృత ధోరణిని ప్రభావితం చేస్తాయని.. డిమాండ్‌ను పెంచుతుందని త్రివేది పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల గోల్డ్ రూ.81,950 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.89,400గా ఉన్నది. ఇక కిలో వెండి ధర రూ.1,11,000గా చేరింది.

## శామ్ సంగ్‌కు షాక్ ఇచ్చిన కేంద్రం.. ఏకంగా రూ.5,154 కోట్ల జరిమానా..!

దక్షిణ కొరియాకు ఎలక్ట్రానిక్స్ దిగ్గజ సంస్థ శామ్ సంగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. కంపెనీతో పాటు అధికారులకు 601 మిలియన్ డాలర్ల పన్నులతో పాటు జరిమానా విధించింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ.5,154 కోట్లు. టెలికాం పరికరాలకు సంబంధించిన దిగుమతి సుంకాన్ని తప్పించుకునేందుకు అవకతవకలకు పాల్పడిందన్న కారణంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతేడాది భారత్‌లో కంపెనీ సుమారు రూ.8,183 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా.. భారీ పన్ను, జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నది. అయితే, శామ్ సంగ్ టాక్స్ ట్రిబ్యునల్ లేదంటే కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉన్నది. శామ్ సంగ్ కంపెనీ నెట్‌వర్క్ విభాగం 'రిమోట్ రేడియో హెడ్' అనే డివైజ్‌తో పాటు పలు టెలికాం పరికరాలను దిగుమతి చేస్తున్నది. ఈ డివైజ్ 4జీ కమ్యూనికేషన్ వ్యవస్థలో మొబైల్ టవర్‌కు కీలకం. ఈ పరికరాలకు 10 నుంచి 20శాతం వరకు సుంకాలు విధించే అవకాశం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ, దిగుమతి సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఆయా పరికరాలను తప్పుగా వర్గీకరించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2018 నుంచి 2021 మధ్య దక్షిణ కొరియా, వియత్నాం నుంచి 784 మిలియన్ డాలర్ల (రూ.6,717కోట్లు) విలువైన పరికరాలు దిగుమతి చేసుకున్నా.. ఎలాటి పన్ను చెల్లించలేదని సంబంధిత వర్గాలు చెప్పాయి. కస్టమ్ సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు పత్రాలను సమర్పించిందని ప్రభుత్వ విచారణలో తేలింది. సదరు కంపెనీ వ్యాపార నీతి, పరిశ్రమ ప్రమాణాలను ఉల్లంఘించిందని కస్టమ్స్ కమిషనర్ సోనాల్ బజాజ్ పేర్కొన్నారు. లాభాలను పెంచుకునే ఉద్దేశంతో మాత్రమే శామ్ సంగ్ అవకతవకలకు పాల్పడిందని కస్టమ్స్ అధికారులు పేర్కొంటున్నారు. 2021లో కస్టమ్స్ అధికారులు ముంబయి, గురుగ్రామ్‌లోని శామ్ సంగ్ కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో పలు పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత కంపెనీకి చెందిన సీనియర్ అధికారులను కస్టమ్స్ విచారించింది. ఆర్ఆర్‌హెచ్ ట్రాన్సీవర్ కేటగిరిలో ఉందని.. అది కూడా సుంకాలకు లోబడి ఉందని ప్రభుత్వం పేర్కొంది. అయితే, కంపెనీ మాత్రం వ్యతిరేకించింది. ఆర్ఆర్‌హెచ్ ట్రానీవర్‌గా పని చేయదని, దాంతో టారిఫ్ మినహాయింపులకు అర్హత, దిగుమతి సుంకాలు విధించరాదని కంపెనీ వాదిస్తున్నది. ఈ క్రమంలోనే కంపెనీకి కేంద్రం ఏడుగురు శామ్ సంగ్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ.694 కోట్ల వ్యక్తిగత జరిమానా, మరో రూ.4460కోట్లు కంపెనీకి పన్ను విధించింది.

# పర్యావరణ హిత క్రమశిక్షణ రావాలి

### స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలి

### స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్



విజయవాడ : పర్యావరణ హిత క్రమశిక్షణ, సమాజంపై బాధ్యతగా మన నుంచే మార్పు మొదలవ్వాలని, మనం వేసే ఒక చిన్న అడుగు, పెద్ద విజయానికి దారితీస్తుందని, అన్నింటా స్వచ్ఛత మెరుగైన జీవితానికి బాసటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ అన్నారు. శనివారం జి.కొండూరు ఓల్డ్ శివసాయి హోటల్ సమీపంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర - 2047 దార్శనిక పత్రంలోని పది సూత్రాల్లో సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర అనేది ఒక సూత్రంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెలా మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ఈ నెల బీట్ ది హీట్ ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతిఒక్కరూ పర్యావరణం, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని.. తప్పనిసరి పరిస్థితుల్లో విస్తృత ప్రజాప్రయోజన అభివృద్ధి కార్యక్రమం కోసం ఒక చెట్టు-ను నరకడం తప్పనిసరైతే పది మొక్కలు నాటాలని సూచించారు. హరిత విస్తీర్ణాన్ని పెంచడం వల్ల మనకు, భావితరాలకు ఆరోగ్యకర జీవితం సొంతమవుతుందని, సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్రజలు వేసవి తాపాన్ని తట్టు-కునేందుకు వీలుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములవుతున్నారన్నారు. చలివేంద్రాల ఏర్పాటు, అన్ని కార్యాలయాల్లో మంచి నీటి సౌకర్యం ఉండేలా చూడటం, ఇంకుడు గుంతలు, నీటి రీఛార్జ్ నిర్మాణాలు తదితరాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామన్నారు. వడదెబ్బ నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు, వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన ప్రాథమిక చికిత్స చర్యల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్నారులకు బీట్ ది హీట్‌పై డ్రాయింగ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యాలయాలు, భవనాల -టె-ర్రాస్‌పై సోలార్ రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్స్ వేయించి వేడిని తగ్గించే చర్యలను సూచిస్తున్నట్లు- తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులు ఉదయం త్వరగా మొదలు పెట్టి పనులు పూర్తయ్యేలా చూస్తున్నామని.. పని ప్రదేశంలో నీటి సౌకర్యం ఉండేలా చూడటంతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించజడం జరుగుతోందన్నారు. మనుషులతో పాటు పశు పక్ష్యాదులకు నీటి తొట్లు-, మట్టి పాత్రలు ఏర్పాటు- చేసి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు- తెలిపారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మిశ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మిశ.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.సుబ్బారావు, చెవుటూరు గ్రామ సర్పంచి పి.శ్రీదేవి, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డ్వామా పీడీ ఎ.రాము, తహసీల్దార్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి గంగమ్మ జాతరకు అరుదైన గుర్తింపు

### పాఠ్యాంశంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం

తిరుపతి : రాయలసీమలో సుప్రసిద్ధ జాతరగా పేరొందిన తిరుపతి తాతయ్యగుంట 'గంగమ్మ జాతర'కు అరుదైన గౌరవం దక్కింది. పాఠ్య పుస్తకాలలో జాతరను పాఠ్యాంశంగా తమిళనాడు ప్రభుత్వం పెడుతోంది. పదో తరగతి తెలుగు రీడర్‌లో గంగ జాతర పాఠ్యాంశం ఉంటుంది. ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి రాసిన గంగ జాతరను తమిళనాడు సర్కార్ పాఠ్యాంశంగా ముద్రించింది. జానపద సాహిత్యాన్ని ఆదరించిన తమిళనాడు ప్రభుత్వానికి రచయిత పేటశ్రీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ 2023లో ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గంగమ్మ తల్లి జాతరకు దాదాపు తొమ్మిది శతాబ్దాల గొప్ప చరిత్ర ఉంది. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామి చెల్లెలుగా భావిస్తారు. శ్రీవారికి స్వయాన చెల్లెలుగా టీ-టీ-డీ నుంచి గంగమ్మ సారె అందుకుంటోంది. సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని అనుసరిస్తూ జాతరలో రోజుకో వేషం ధరిస్తూ ఏడు రోజుల పాటు- భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. దుష్టుల నుంచి స్త్రీలను కాపాడటానికి స్వయానా అమ్మవారు వివిధ వేషాలతో సాక్షాత్కరించిందన్న విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకొంటు-న్నారు. మాతంగి వేషంలో మగవారు మహిళల దుస్తులతో నృత్యం చేస్తూ.. అమ్మవారిని దర్శించుకోవడం జాతరలో ప్రత్యేక ఆకర్షణ. ప్రతి ఏడాది చైత్రమాసం చివరి వారంలో ఏడు రోజుల పాటు- జాతర జరుగుతుంది.

# వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

### కాకినాడలో ముగ్గురు, శ్రీకాకుళంలో ఒకరు మృత్యువాత

విజయవాడ : వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణంచెందారు. కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తుని హైవేపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కి తరలించారు. మృతులు రాజమండ్రి అపోలో ఫార్మసి సిబ్బందిగా పోలీసులు గుర్తించారు. శుక్రవారం రాజమండ్రి నుంచి విశాఖపట్నంలో మీటింగ్ కి వెళ్లి, అనంతరం తిరిగి రాజమండ్రికి వస్తుండగా అర్ధరాత్రి ప్రమాదం చోటు-చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తమ ఆత్మీయులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇకపోతే శ్రీకాకుళం జిల్లాలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రూరల్ మండలంలోని జాతీయ రహదారిలో నీలం జూట్ మిల్ దగ్గర ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసమయ్యారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బరంపురం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ట్రావెల్ బస్సును ఓ గ్రానైట్ లారీ ఢీట్టింది. దాంతో వెనకాలే ఉన్న మరో గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. సడన్ బ్రేక్ కారణంగా వెనుకనున్న లారీ క్యాబిన్‌పై ఓ గ్రానైట్ బ్లాక్ పడింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటనలో మొత్తంగా బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

గుంటూరు : శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులుఅవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చన్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్ఆర్ఐపి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

# దశదిశలా కొండపల్లి ఖ్యాతి

### పర్యాటకులను ఆకట్టుకునేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్

### పనులను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీ

విజయవాడ :దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న బావితరాల కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పర్యాటక మున్సిపల్ శాఖల అధికారులతో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యాటకంగా జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు అపార అవకాశాలున్నాయన్నారు. చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో కొండపల్లి బొమ్మల విశిష్టతను తెలిపేలా అందమైన పెయింటింగ్స్‌తో ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణతో ఆకర్షణీయంగా రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొండపల్లి బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క ప్రాచుర్యాన్ని, బొమ్మలకు సంబంధించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే రూపొందించిన డిజైన్ ఆధారంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులు వేగవంతం చేయాలన్నారు. నగర పంచాయతీ అధికారులు పరిశరాలను పరిశుభ్ర పరచి శానిటేషన్‌ను మెరుగు పరచాలన్నారు. కొండపల్లి ఖిల్లాను పర్యటించే పర్యాటకులకు కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్ సెంటర్ పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొండపల్లి బొమ్మల కాలనీ నుండి ఖిల్లా వరకు పర్యాటకులు ట్రెక్కింగ్ నిర్వహించుకునేలా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి త్వరితగతిన వినియోగంలోనికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏపి టూరిజం ఆథారిటీ ఛీఫ్ మార్కెంటింగ్ ఆఫీసర్ ఎస్. పద్మారాణి, టూరిజం కన్సల్‌టెంట్ సాహితి, జిల్లా పర్యాటక అధికారి ఏ. శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, తదితరులు ఉన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం కీలకం..

### పచ్చని చెట్లను పెంచుదాం.. ఎండ వేడిమిని అధికమిద్దాం..

### జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి.

విజయవాడ : స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పచ్చదనానికి ప్రాధాన్యతానిచ్చి చెట్లను పెంచడం ద్వారా ఎండ వేడిమిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు.స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో "బీట్ ద హీట్" నినాదంతో సత్యనారాయణపూరం సర్కిల్-2 కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమానికి భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై స్వచ్ఛత కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. ఎండ వేడిని అధికమించేందుకు చెట్లను నాటి సంరక్షించడమే ఏకైక మార్గం అన్నారు. సాధారణంగా పట్టణాలలో ఎక్కువ శాతం భూమి కాంక్రీట్ తో కప్పబడి ఉంటున్న కారణంగా మొక్కలు పెరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల పట్టణ ప్రాంతంలోని ప్రజలు అధిక వేడిమి బారిన పడతారన్నారు. దీనిని అధికమించేందుకు ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేట్ స్థలాలో కూడా మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దీనితో పాటు విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించే చెడు సాంప్రదాయాన్ని విడనాడలన్నారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధాన్ని సమర్ధవంతంగా అమలు చేసి పర్యావరణాని పరిరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి తెలిపారు.స్థానిక శాసనసన సభ్యులు ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు మట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఒక బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పులను అధిక మించేందుకు మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకం పెనుభూతం లాటిదని పర్యావరణానికి హని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని గట్టిగా అమలు చేయాలని లేదట్టే మన భావితరాలకు పెద్ద ముప్పు తప్పదని హెచ్చరించారు. వడగాల్పుల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎండ వేడిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత మేరకు ప్రజలు జాగ్రత్త చర్యలు పాటించాలని కోరారు. నగర పాలక సంస్థ కమీషనర్ హెచ్ ఎం ధ్యాన చంద్ర మాట్లాడుతూ జనవరి నుండి ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ నెల బీట్ ది హీట్ నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. భవనాలలో నివాసం ఉంటున్న వారు టెర్రస్ గార్డ్‌న్ పెంపకం పై మక్కువ చూపాలన్నారు. బ్లేజ్ వాడగా పేరొందిన విజయవాడ నగరంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని 64 వార్డులలో 186 సచివాలయ పరిధిలో 12 కోట్ల రూపాయలను వ్యయంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు 84 చలివేంద్రాలను ఏర్పాటు చేశామని, పశువుల కొరకు 120 ప్రాంతాలలో పక్షుల కొరకు 50 ప్రాంతాలలో నీటి తొట్టెలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం హాజరైన అధికారులు సిబ్బంది ప్రజలతో పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయం కేటాయిస్తానని.. నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొన్ని శ్రమ దానం చేసి, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని నా తోటి వారికి కూడా స్వచ్ఛత పచ్చదనం పై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్‌డివో కె. చైతన్య, అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట డా. డి. చంద్ర శేఖర్, ఛీప్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్‌రెడ్డి, ఇన్‌చార్జ్ చీఫ్ మెడిక్ హెల్త్ ఆఫీసర్ డా. గోపాలకృష్ణ, నాయక్, జాయింట్ డైరెక్టర్ అమృత, జోనల్ కమీషనర్ కె. ప్రభుదాస్,నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొనసాగుతన్న సరస్వతీ పుష్కరాలు

### పుణ్యస్నానం ఆచరించిన మంత్రి తుమ్మల

కాళేశ్వరం : కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలకు సహకరించారు. ఇకపోతే కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు

### అనంతలో తిరంగా ర్యాలీ

### భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల

అనంతపురం : ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు-కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామనన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

# జల్సాలకు అలవాటు పడి మోసాలు

### కార్లు అద్దెకు నడుపుతూ యజమానులకు టోకరా

విజయవాడ : చాలామంది పేకాట, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలవుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటు-కు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటుకు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది.ట్రావెల్స్ తిప్పే యజమానులను సాయిరాం టార్గెట్ చేశాడు. సాయిరాం విజయవాడలోని పలు ప్రాంతాల్లో కార్ రెంటుకు తీసుకుని.. మొదట్లో ఒకటి, రెండు అద్దెలు కరెక్టుగా ఇచ్చేవాడు. నమ్మకం కుదిరాక పది రోజులు ఊరు వెళ్తున్నాను అని చెప్పి.. కార్లు తీసుకెళ్లి వేరే వేరే ప్రాంతాల్లో తాకట్టు- పెట్టేవాడు. వచ్చిన డబ్బుతో జూదాలు ఆడేవాడు. విజయవాడ పెనమలూరులో నివాసం ఉంటున్న కుందేటి సాయిరాం అనే వ్యక్తి పేకాట, ఆన్ లైన్ బెట్టింగ్ సహా మద్యంకు బానిసయ్యాడు. విజయవాడ కుమ్మరి పాలెం ప్రాంతానికి చెందిన కళ్యాణ్ అనే ట్రావెల్స్ యజమాని దగ్గర మార్చి 13వ తారీఖున మారుతి స్విఫ్ట్ డిజైర్ కారును సాయిరాం అద్దెకు తీసుకున్నాడు. కారు ఇంతకీ తిరిగి ఇవ్వకపోవడంతో.. ట్రావెల్స్ యజమాని కళ్యాణ్ భవానిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా పడమట, పెనమలూరు పోలీసు స్టేషన్లలో కూడా కేసులు నమోదైనట్లు- తేలింది. విజయవాడలో పలు ప్రాంతాల్లో కార్లు రెంటు-కు తీసుకొని రూ.50 లక్షల టోకరా వేశాడని తెలిసింది. పోలీసులు సాయిరాం కోసం గాలిస్తున్నారు.




# నయనతారను ఒప్పించేశారు

### చిరు సరసన మరోమారు ఓకే


ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు – నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.




# చుట్టమల్లె పాటకు గుర్తింపు రాలేదు

### కొరియో గ్రాఫర్ బోస్కో మార్టిస్ ఆవేదన

సినిమాలో ఏదైనా పాట హిట్ అయిందంటే.. దాన్ని కంపోజ్ చేసిన మ్యూజిక్ డైరెక్టర్ కష్టం ఎంత ఉంటుందో.. ఆ పాటకి స్టెప్పులు వేయించిన కొరియోగ్రాఫర్ కష్టమూ అంతే ఉంటుంది. కానీ, కొన్నిసార్లు కొన్ని పాటలు సూపర్ హిట్ అయినా.. కొరియోగ్రాఫర్‌కి తగిన గుర్తింపు లభించదు. అలాంటి పరిస్థితే తనకు వచ్చింది అంటున్నారు బోస్కో మార్టిస్. ఎన్టిఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' సినిమా ఏ రేంజ్ సక్సెస్ సాధించిందో అందరికి తెలిసిందే. ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్ అయ్యాయి. అందులోనూ ప్రత్యేకంగా ఎన్టిఆర్, హీరోయిన్ జాన్వీ కపూర్‌పై రూపొందించిన 'చుట్టమల్లె' సాంగ్‌కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. చుట్టమల్లె పాటకి అనిరుధ్ స్వరాలు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ పాటను కొరియోగ్రాఫీ చేసింది బోస్కో మార్టిసే. కానీ, ప్రమోషన్స్ సమయంలో తన గురించి పెద్దగా మాట్లాడక పోవడం ఎంతో బాధ కలిగించిందని బోస్కో అన్నారు. కనీసం జాన్వీకపూర్ అయినా.. తన గురించి మాట్లాడుతుందని అనుకున్నాను కానీ, అది కూడా జరగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే హిందీలో 'బ్యాడ్ న్యూస్' అనే చిత్రంలోని 'తౌబా తౌబా' పాటకి తానే కొరియోగ్రాఫీ చేశానని చెప్పారు. ఆ సినిమా ప్రమోషన్స్‌లో విక్కీ కౌశల్ తన గురించి గొప్పగా చెప్పారని పేర్కొన్నారు. ఏదైనా పాటలు పాపులర్ అయినప్పుడు కొరియోగ్రాఫర్‌కు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.




# తుడురుమ్‌లో అద్భుత నటన

### టాలెట్ ప్రూవ్ చేసుకున్న శోభన



ఇప్పటి జనరేషన్ కు అంతగా తెలియని ఓ అద్భుతమైన నటి శోభన. పేరుకు మలయాళమ్మాయి అయినప్పటికీ తెలుగులో ఆమెకు కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. 80–90స్‌లో వెండి తెరను ఓ ఊపు ఊపేసిందీ ఈ భామ. క్లాసికల్ డ్యానర్సైన శోభన కళ్లతోనే హావా భావాలు పలికించగలదు. 40 ప్లస్, 50 ప్లస్‌లో హీరోయిన్లుగా రాణించాలంటే మాటలు కాదు. శోభన మరోసారి సిల్వర్ స్క్రీన్ పై మెరుపులు మెరిపించడమే కాదు ఆమె నటిస్తే రికార్డులు క్రియేట్ అయ్యేలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది. అప్పుడెప్పుడో 18 ఏళ్ల క్రితం తెలుగు తెరకు దూరమైన శోభన కల్కి 2898ఏడీ మరియంగా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి పవర్ ఫుల్ ఫెర్మామెన్స్ చూపించింది. 2024లో వచ్చిన కల్కి ఆ ఏడాది హయ్యెస్ట్ సెకండ్ గ్రాసర్ చిత్రంగా నిలిచింది. తెలుగులోనే కాదు మలయాళంలో కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తోన్న తుడరుమ్‌లో కూడా వన్ ఆఫ్ ది పార్ట్ అయ్యింది శోభన. సుమారు 15 ఏళ్ల తర్వాత మోహన్ లాల్‌తో జోడీ కట్టింది. ఏప్రిల్ 25న రిలీజైన ఈ సినిమా 20 రోజుల్లోనే రూ. 200 కోట్లను కొల్లగొట్టి మలయాళంలో అతిపెద్ద బ్లాక్ బస్టర్ చిత్రంగా నిలిచింది. లలితగా లాలట్టన్ భార్యగా చాలా సింప్లీ లుక్కులో కట్టిపడేసింది. ఇలా బ్యాక్ టు– బ్యాక్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకుని 55 వయస్సులో ఏజ్ ఈజ్ జస్ట్ ఎ నంబర్ అని ప్రూవ్ చేస్తూ.. తన తరం నటీమణులకు ఇన్స్పిరేషన్ అవుతోంది. ఈ ఏడాదే ఆమెను పద్మ భూషణ్ అవార్డ్ వరించింది.



# స్కూల్ రోజులు గుర్తుకొచ్చాయి!

'నిర్మాతలు వరుసగా ఎందుకు సినిమాలు చేస్తారో ఇప్పుడర్థమైంది. ప్రేక్షకుల్ని నవ్వించాలన్నదే వారి లక్ష్యం. ఈ సినిమా షూటింగ్ టైంలో నాకు స్కూల్ రోజుల్లోని వేసవి సెలవులు గుర్తుకొచ్చాయి. మాకు ఎలాగైనా సినిమా చూపించాలని అమ్మ తపన పడేది. థియేటర్‌లో సినిమా చూస్తూ అన్నయ్యతో గొడవపడటం, సినిమా గురించి అదే పనిగా చర్చించుకోవడం%ొ%ఇలాంటి జ్ఞాపకాలను ప్రేక్షకులకు అందించాలనే సంకల్పంతోనే నిర్మాణ సంస్థను స్థాపించాను' అని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. ఆమె నిర్మాతగా మారి ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన 'శుభం' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ హారర్ కామెడీ మూవీకి ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. శుక్రవారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ పై విధంగా స్పందించింది. నిర్మాతగా మారిన తర్వాత సినిమాను చూసే దృష్టికోణం మారిందని, నటిగా ఉన్నప్పుడు సినిమా రివ్యూల్లో తనకు సంబంధించిన విషయాలను ముందుగా చదివేదాన్నని, ఇప్పుడు అందరి గురించి ఆలోచిస్తున్నానని సమంత తెలిపింది. ఈ సినిమా నిర్మాణం విషయంలో మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో సపోర్ట్ చేసిందని, టీమ్ అందరి కృషి వల్లే ఇంతటి విజయం సాధ్యమైందని సమంత ఆనందం వ్యక్తం చేసింది.

# కన్నప్ప చరిత్ర తెలియని వారే తప్పు పడతారా ?

### మూవీ ప్రమోషన్‌లో మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు

నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డ్‌కు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తి లోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు– ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. 'భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారుని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ఇటీవల ఎదురైన పరిస్థితుల వల్ల నేను బాధ పడ్డాను. బాధ అనేది చిన్న పదం అవుతుంది. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. అదే నా తపన. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. ఆయన ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్‌గా ఉండగలుగుతున్నాను. నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్‌గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్‌లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్‌లలో దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ స్థాయిలో విడుదల అవుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్‌లకు థాంక్స్ చెప్పాలి. ఒక నటుడిగా మంచి పేరు సొంతం చేసుకోవాలన్నదే నా కోరిక అన్నారు.




# హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

### నమ్మలేక పోతున్నానంటూ ఎమోషనల్

ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ–మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు– నిలబడి చప్పట్లు– కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా పేరు తెచ్చుకున్న నిహారిక ప్రస్తుతం సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com

## ఉద్యోగులకు "రక్తపోటు" పై అవగాహన





**యైటింక్లయిన్ కాలని.మే** ప్రపంచ రక్తపోటు దినాన్ని పురస్కరించుకొని, శనివారం స్థానిక సెక్టార్.3 ఆసుపత్రి సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించింది. సింగరేణి రామగుండం రెండవ డివిజన్ యాజమాన్యం ఆదేశాల మేరకు ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆసుపత్రి సూపరిండెంట్ ఎం.మహిపాల్, డివిజన్ పర్సనల్ డీజీఎం ఎస్.అనీల్ కుమార్ అతిథులుగా పాల్గొని, రోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇక ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ మహిపాల్ ఉద్యోగులకు, వారి కుటుంబాలకు అవగాహన కల్పించారు. ముందుగా మెడికల్ సూపరిండెంట్ పవర్ పాయింట్ ద్వారా, సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు రక్తపోటు రావడానికి గల కారణాలు, దాని నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఇక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ విరివిగా వైద్య పరీక్షలు చేయించుకొని, వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత సంబంధిత మందులను వేసుకోవాలని తెలిపారు. ప్రతీ రోజు 30 నిమిషాల పాటు నిత్య వ్యాయామం చేయడం, ఉప్పు సేవనాన్ని తగ్గించడం, ధూమపానం, మద్యపానం మానివేయడం, ఆహారంలో కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం, క్రమంగా నిద్ర పోవడం, మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలని సూచించారు. డీజీఎం పర్సనల్ ప్రసంగిస్తూ.. పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. అలాగే రక్తపోటును ఖచ్చితంగా కొలిచి దాన్ని నియంత్రించి, ఎక్కువ కాలం జీవించాలని ఆకాంక్షించారు. తదనంతరం వారు సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి, ఉద్యోగులకు, వారి కుటుంబాలకు అందజేశారు. ఇంకా ఈ అవగాహన సదస్సులో డివిజన్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డా. చంద్ర శేఖర్, డా. ఆదినారాయణ, పార మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్ణీత తేది లోగా గార్డులకు వేతనాలు చెల్లించాలి

### - సింగరేణి సిఎండికి హెచ్ఎంఎస్ "లేఖ"



**యైటింక్లయిన్ కాలనీ.మే 17 (** సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో పనులు చేస్తున్న కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డులకు సర్క్యులర్ ప్రకారం ఇచ్చిన తేది కే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని హెచ్.ఎం.ఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్ శనివారం సింగరేణి ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ కు లేఖ రాశారు. 100 శాతం ఉత్పత్తిని సాధించి, లాభాలు తెచ్చి పెడుతున్న ఈ పవర్ ప్రాజెక్ట్ లో పనులు చేస్తున్న 80 మంది కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డులకు ప్రతీ నెలా 7వ తేదీన వేతనాలు చెల్లించ నున్నట్లు చేసిన, సింగరేణి కంపెనీ యాజమాన్యం జారీ చేసిన సర్క్యులర్ ను సదరు కాంట్రాక్టర్ తుంగలో తొక్కి 15 తేదీ దాటినా కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని ఆయన ఆయన ఆ లేఖలో ఆరోపించారు. సదరు కాంట్రాక్టర్ ను అడిగితే ఇంకా బిల్లు రాలేదంటూ దాటవేస్తున్నాడని, ఆరోపించారు. వేతనాలు చెల్లించే సత్తలేని కాంట్రాక్టర్ కు కట్టబెట్టిన టెండర్ ను వెంటనే రద్దుచేసి, బిల్లు సకాలంలో రాకున్నా, వచ్చినా బిల్లుతో సంబంధం లేకుండా, కార్మికులకు వేతనాలు చెల్లించే సత్తా ఉన్న కాంట్రాక్టర్ కు టెండర్ అప్పగించాలని ఆయన కోరారు. ఇక పోతే నిర్ణీత తేదీకి వేతనాలు అందక పడుతున్న అవస్థలను సంబధిత అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా సమస్యపై దృష్టి సారించి మీరు జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం 7వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో సింగరేణి సిఎండీని రియాజ్ విజ్ఞప్తి చేశారు.


## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**తిమ్మాపూర్,మే 17,(ద్ా** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలోకొడుకు మృతిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సిరికొండ తిరుపతిరావు కుటుంబాన్నిమాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం పరామర్శించి తిరుపతిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండు నెలల వ్యవధిలో కుటుంబంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లతో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులున్నాయని వాటిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, బుడిగే పర్షరాములు, సుదగోని సదయ్య గౌడ్,బీనపల్లి రాజయ్య,ఎడ్ల బుచ్చిరెడ్డి పార్టీనాయకులుతదితరులురసమయివెంటపరామర్శలో పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన కరాటే విద్యార్థినికి సన్మానం

**రామగిరి(ది 17:** మలేషియా కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన మెట్టు హాసినిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు గోటికారి కిషన్ జి ఆధ్వర్యంలో ఇటీవలే బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని, శిక్షకులు కావేటి సమ్మయ్యలను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండారి ప్రసాద్, మంథని సురేష్, గుండ రాజు, పర్షవేన మోహన్, అజీమ్ ఖాన్, గుంటిపల్లి సమ్మయ్య, ఎరుకల మధు, దోరగొర్ల శ్రీనివాస్ యాదవ్, మంథని శ్రీనివాస్, చంద్రు రాయమల్లు, ఊదరి లక్ష్మయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ గౌడ్, అక్కపాక సదయ్య, బజార్ మల్లేశం, కొండ మహేందర్, ఐటి పాముల సదానందం, వంగల తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికీ చుట్టంలా ఉండే చట్టం భూ భారతి చట్టం

### ◆ బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక ◆ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**ధర్మపురి, మే 17, న్యూస్):** ప్రతి ఒక్కరికీ చుట్టంలా ఉండే చట్టం భూ భారతి చట్టం అని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో బాగంగా ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో శనివారం బుగ్గారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన భూ భారతి సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు నుండి ఇట్టి చట్టం పైన ఉన్న సందేహాలను, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అట్టి ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అనంతరం ఇట్టి చట్టం కింద పరిష్కరించిన పలు సమస్యలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను దరఖాస్తుదారులకుస్వయంగా తానే అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం గడ్డపైన అప్పటి ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన సభ తర్వాత కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం రావడం జరిగిందనీ, ఎన్నికల్లో గెలిచినా ఓడినా నిరంతరం ప్రజల మధ్య ఉండటం జరిగిందని, ఒక దళిత వర్గం నుండి జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా ఎస్సీ కార్పరేషన్ చైర్మన్గా ఎమ్మెల్యేగా, విప్ గా ఈ హోదాలో కొనసాగడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల గోదావరిలో నీటి మట్టం తక్కువ ఉన్నందున గోదావరిలో నీటిని విడుదల చేయాలని సీఎం దృష్టికి మంత్రి ఉత్తం గారీ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వారు స్పందించి ఇరిగేషన్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించి జీవన్ రెడ్డితో కలిసి వెళ్ళి నీటిని విడుదల చేయించడం జరిగిందని, లిఫ్ట్ ల మీద అదరపడి సాగు చేసుకునే రైతాంగానికి మేలు జరిగే విధ%శీ%గా వాటిని మరమ్మతులు చేయించి వాటి నిర్వహణ కూడా ప్రభుత్వమే నిర్వహించే బాధ్యత తీసుకోవాలని ఉత్తం కుమార్ రెడ్డి ని కోరడం జరిగిందనీ లక్ష్మణ్ కుమార్ వివరించారు.తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రాంతానికి నీటిని అందించకుండా అదనపు టీఎంసీ పేరిట వెల్గటూర్ మండలానికి చెందిన ఎంతో విలువ గల రైతుల భూములను లాకున్న అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ కనీసం పట్టించుకోలేదనీ, ధర్మపురి ప్రాంతానికి సంబంధించి 6 మండలాలు ఉంటాయని, ఇక్కడ రెవెన్యూ పరంగా కొంత ఇబ్బందులు ఉన్నాయని, కావున రెవెన్యూ డివిజన్ ఏర్పాటూ చేయాలని, అదే విధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కూడా ధర్మపురిలో ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చాలా సుదీర్ఘమైన కష్ట నష్టాలు ఎదుర్కొని ఎటువంటి ఇబ్బందులు ఉన్న కష్టాన్ని దిగమింగుకొని, మంత్రి హోదాలో కొప్పుల ఈశ్వర్ ఉన్న కూడా లక్ష్మణ్ కుమార్ నీ ప్రజలు గెలిపించుకోవడం జరిగిందనీ, దొర గారి మధ్య ఒక నలుగురు కలిసి రూపొందించింది ధరణి ఐతే ప్రజలతో, అధికారులతో చర్చించి అద్భుతంగా రూపించిందింది భూ భారతి చట్టం అని, ప్రతి ఒక్కరికీ చుట్టంల ఉండే చట్టం భూ భారతి చట్టమని, మొదటి సారిగా రెవెన్యూ అధికారులను ప్రజల వద్దకే పంపి భూ సమాస్యలను పరిష్కరించడం జరుగుతుందని, ఏ అధికారులైన ఉద్దేశ పూర్వకంగా తప్పు చేస్తే వారి పైన చట్ట పరంగా చర్యలు తీసుకునే విదంగా చట్టంలో పొందు పర్చడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సాదా బైనామలు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు అని ప్రచారం చేశారు కానీ, అది ఆచరణలో అమలు కాలేదని, ధరణి కారణంగా జరిగిన పొరపాట్లను తిరిగి పరిష్కరించే విధంగా ఈ పోర్టల్ను ఏర్పాటు చేయడం జరిగిందనీ, మీకు సంబంధించి ఏటువంటి తప్పు జరిగినా దాన్ని మీ పై అధికారికి దరఖాస్తు చేసుకొనే అవకాశం ఇవ్వడం జరిగిందనీ, ఏ రైతు అన్న స్వచ్ఛందగా సర్వే చేయించుకున్న అట్టి మ్యాప్ ను కూడా పాస్ బుక్కులో నమోదు చేయడం జరుగుతుందనీ, దీని గురించి ప్రత్యేకంగా 6 వేల మంది సర్వేయర్లకు లైసెన్స్ ఇచ్చి నియమించడం జరుగుతుందనీ, గతంలో వంశ పరాపర్యంగా వచ్చిన భూమిని మ్యుటేషన్ చేసుకునేందుకు 30 రోజులు గడువును ఇచ్చి మ్యుటేషన్ ఇవ్వడం జరుగుతుందనీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. ప్రభుత్వ భూములను కబ్జాదారులకు ఇవ్వకుండా అధికారులు పనిచేయాలని ఆదేశిస్తున్నామని, రైతులు ఏదైనా ఆవసరం కోసం వస్తే అధికారులు చిదరించుకోకుండా అట్టి సమస్యలను పరిష్కరించాలని, ఎండపెల్లి ఎమ్మార్వో ఆఫీస్ కు పక్క భవనం లేదని నా దృష్టికి తీసుకురావడం జరిగిందని దాన్నీ త్వరలోనే శాంక్షన్ చేస్తున్నామని మంత్రి తెలిపారు. అందరి అభిప్రాయాలకు అనుగుణంగా ఒక్క రెవెన్యూ డివిజన్ ప్రభుత్వం నుండి మంజూరు చేస్తే అది ధర్మపురికి వచ్చే విధంగా నేను చూస్తానని, సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కూడా ధర్మపురిలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, రేవంత్ రెడ్డి సూచన మేరకు ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లలని, పేదవారికి ఇచ్చిన హామీలను ముందు నెరవేర్చే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందనీ మంత్రి పేర్కొన్నారు. డబ్బులు ఉన్న లేకున్న తల తాకట్టు పెట్టి అయినా ఇల్లు కట్టుకుందాం అనే వారికి ఇళ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంకోసం ప్రతీ ఒక్కరం సైనికులమవుతాం

### ◆ దేశసమగ్ర రక్షణకోసం ప్రధాని మోదీ సంకల్పం ◆ పహల్గాం సంఘటన దేశ ఆత్మపై దాడి
### ◆ 140కోట్లమందిని ఒక్కటి చేసే తిరంగాయాత్ర ◆ బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది** సుందరకాశ్మీరంలోని పెహల్గాములో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడి భారత ఆత్మపై జరిగిన దాడిగా దేశప్రధాని నరేంద్రమోదీ అభివర్ణించడం ఆయనకు దేశప్రజలపై ఉన్న శ్రద్ధను తెలియపరుస్తోందని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల మాజీ ఎమ్మెల్యే తిరంగాయాత్ర జిల్లా కన్వీనరు కాశీపేట లింగయ్యతో కలిసి మాట్లాడుతూ, ఉగ్రవాదుల దాడి అనంతరం 140కోట్ల మంది భారతీయులు ఒక్కటై సైనికుల వెంట నిలవడటం గర్వంగా ఉందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజలప్రాణాలను తీయాలని చూస్తున్న శత్రుదేశం పాకిస్తానుకు మన సైనికులు తగిన గుణపాఠ చెప్పారని ప్రశంసించారు. మరోమారు దేశంవైపు కన్నెత్తి చూస్తే ప్రపంచపటం నుండి పాకిస్తాన్ మాయమైపోవడం ఖాయమన్నారు. అవసరమైతే దేశరక్షణకోసం ప్రతీ ఒక్కరు ఒక సైనికులమవుతాం అని ఆయన స్పష్టం చేశారు. 23న పెద్దపల్లిలో తిరంగాయాత్ర దేశసమగ్ర రక్షణ భారతప్రధాని నరేంద్రమోదీ సంకల్పమని అందుకోసం అహర్నిషలు ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని గుజ్జుల పేర్కొన్నారు. పాకిస్తానుపై అఖండ విజయం సొంతం చేసుకున్న భారత సైనికుల వెంట ఉన్నమనే సంకేతాన్ని అందించేలా దేశవ్యాప్తంగా తిరంగాయాత్ర చేపడు తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 23న పెద్దపల్లి జిల్లాకేంద్రంలో భారీ తిరంగాయాత్ర నిర్వహించనున్నట్లు వివరించారు. పార్టీలకు అతీతంగా, అన్ని



సంఘాలు తిరంగాయాత్రలో పాలుపంచుకోని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తిరంగాయాత్ర కోకన్వీనరు వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్ష సమ్మయ్య, జంగ చక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, కడారి అశోక్ రావు, శిలివేరు ఓదెలు, భూషనవేన శ్రీనివాస్ గౌడ్, శివంగారి సతీష్, చాతరాజు రమేష్, తూడి రవీందర్, బొంకూరి చిరంజీవి, ఎండి ఫహీం, కంకణాల జ్యోతిబసు, మిట్టపల్లి వెంకటేషం, మేరుగు రవీందర్, బండ కరుణాకర్, భూషనవేని వేణు గౌడ్, కొమ్ము తిరుపతి, యెల్లంకి రాజేందర్, జనార్ధన్ రెడ్డి, శనిగరం రమేష్, గర్రెపల్లి నార్యాణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి సన్నాహాలు
## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్,మే** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలానికో గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు తొలి విడుతలో ఇచ్చిన ఇళ్ల మంజూరు పత్రాలతో ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. మానకొండూర్ మండలంలో ముంజంపల్లి, శంకరపట్నం మండలంలో ఇప్పలపల్లి, తిమ్మాపూర్ మండలంలో కొత్తపల్లి, గన్నేరువరం మండలంలో గుండ్లపల్లి, బెజ్జంకి మండలంలో వీరాపూర్,ఇల్లంతకుంట మండలంలో సిరికొండ పైలెట్ గ్రామాలుగా ఎంపిక కాగా పైలట్ గ్రామం మినహా మిగితా గ్రామాల్లో త్వరలోనే తేదీ ఖరారు చేసి ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, మే 17,(ది** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంమన్నెంపలి ్లలో ఇటీవల మరణించిన సిరికొండ తిరుపతిరావు కుటుంబాన్ని శనివారంఎమ్మెల్యే క ావ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. కుమారుడు నిఖిల్ రావు మరణాన్నితట్టుకోలేక తిరుపతిరావు తనువు చాలించడం దిగ్భ్రాంతికరమని రెండు నెలల వ్యవధిలోనేతండ్రీకొడుక ుల‌ిద్దరూ మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. కొడుకును,భర్తను కోల్పోయిన శ్యామలను ఎమ్మెల్యే ఓదార్చి శ్యామల కుటుంబానికి అండగా ఉంటాననిఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ ఇచ్చారు. బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్,కాంగ్రెస్ పార్టీ మన్నెంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు తూముల శ్రీనివాస్ పార్టీ నాయకులుతదితరులు ఎమ్మెల్యే వెంట పరామర్శలో పాల్గొన్నారు.